
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




శనివారం నవంబర్ 15 2025 | సంపుటి :03 | సంచిక :135 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# ఆపేదెవరు..



## బీహార్‌లో నితీశ్ ఏకఛత్రాధిపత్యం.

## ఒక్కసారే ఎమ్మెల్యేగా..

### 20 ఏళ్ల నుంచి సీఎంగా: దటీజ్ నీతీశ్

బిహార్ ఎన్నికల్లో మరోసారి నీతీశ్ నేతృత్వంలో ఎన్డీఏ భారీ విజయం సొంతం చేసుకొంది. అవినీతి మకిలి అంటని నేతగా ఆయన్ను బిహార్ ప్రజలు మరోసారి ఆదరించి గతంలోకంటే ఎక్కువ సీట్లను అప్పగించారు. దీంతో బిహార్‌ను సుదీర్ఘకాలం పాలించిన సీఎంగా ఆయన తన రికార్డును మరింత బలోపేతం చేసుకోవడానికి సిద్ధమయ్యారు. తనను రాజకీయ చాణుక్యుడు అని ఎందుకంటారో నిరూపించారు.

**అసెంబ్లీ ఎన్నికలకు రాంరాం**

బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా ఉన్న నీతీశ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో చివరిసారి పోటీ చేసింది మాత్రం 1985లోనే. ఆ తర్వాత నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో వచ్చాక మాత్రం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలవలేదు. శాసనమండలి మార్గాన్ని ఎంచుకొన్నారు. ఒక స్థానంలో గెలవడం తనకు చాలా సులువనీ.. అన్ని స్థానాలపై దృష్టిపెట్టడానికి వీలవుతుందనే ఈ మార్గం ఎంచుకొన్నట్లు పలు సందర్భాల్లో వెల్లడించారు. 2005లో ఆర్జేడీపై వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లిన నీతీశ్-వాజ్‌పేయి జోడీ ఎన్‌డీఏను అధికారంలోకి తెచ్చింది. దీంతో రెండోసారి సీఎం పదవి చేపట్టారు. నాటినుంచి 'జంగల్‌రాజ్' ఇమేజ్ నుంచి బిహార్‌ను బయటపడేసేందుకు అన్నివిధాలా కృషి చేశారు. ప్రజా సంక్షేమ బడ్జెట్లతో పాటు.. గూండాలను ఉక్కుపాదంతో అణచివేశారు. అవినీతి మరకలు అంటుతాయనే భయంతో తన కుటుంబాన్ని కూడా రాజకీయాలకు దూరంగా ఉంచారు. ఇప్పటికీ నీతీశ్‌కుమార్ కొడుకు పేరు చాలామందికి తెలియదంటే నమ్మాల్సిందే. మహాదళితులు, అత్యధిక వెనుకబడిన వర్గాలనే రెండింటిని సృష్టించి.. ఆర్జేడీ ఓటు బ్యాంక్‌కు తీవ్రంగా గండి కొట్టారు. నీతీశ్‌పై అవినీతి ఆరోపణలు చేయాలంటే ప్రత్యర్థులు కూడా పదిసార్లు ఆలోచించుకొంటారంటే ఆయనకున్న క్లీన్ ఇమేజ్‌ను అర్థం చేసుకోవచ్చు.

## ఎన్డీయే, మోదీ నాయకత్వంపై

### ప్రజల విశ్వాసం మరోమారు రుజువైంది: పవన్ కల్యాణ్



అమరావతి: బిహార్ ఎన్నికల్లో విజయంతో ఎన్డీయే, నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోమారు రుజువైందని జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారత దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన మోదీతోనే సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. బిహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నీతీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర వాసులకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. బిహార్‌లో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకువెళ్లారని కితాబిచ్చారు. ఈ విజయానికి కృషి చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా , బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, భాజపా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు చెప్పారు. ఉప ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ విజయం

### మా బాధ్యతను మరింత పెంచింది: రేవంత్‌రెడ్డి



**జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు.**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత హైదరాబాద్ ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకం పెరుగుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ విజయం కోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు సరైన ఫలితాలు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా పరిశీలించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు.

**రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలి..**



"2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39శాతం ఓట్లు వచ్చాయి. 6 నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాకు ఓట్లశాతం 42కు పెరిగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 51శాతం ఓట్లను ప్రజలు ఇచ్చారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారు. గెలుపోటములకు కాంగ్రెస్ పొంగిపోదు, కుంగిపోదు. ప్రజల తరఫున నిలబడటం, పోరాడటమే కాంగ్రెస్ కర్తవ్యం. రాష్ట్ర ఆదాయంలో 65శాతం వరకు హైదరాబాద్ నుంచే వస్తోంది. నగరానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను సమస్యల రహిత నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కేంద్రం నుంచి నిధులు రాకుండా కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు.

మెట్రో, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు అనుమతులను అడ్డుకుంటున్నారు. కిషన్‌రెడ్డి ఎంపీ నియోజకవర్గంలోనే భాజపాకు బాగా ఓట్లు తగ్గాయి. భాజపా ఓట్లు 65వేల నుంచి 17 వేలకు ఎందుకు తగ్గాయో కిషన్‌రెడ్డి ఆలోచించాలి.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం.. కవిత ఆసక్తికర పోస్టు



2 లో

### ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ప్రకటించిన లోకేశ్




2 లో

## ఫలితాలు నిరుత్సాహ పరిచాయి..

### ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిస్తాం: కేటీఆర్



హైదరాబాద్: 'రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ముందుకు పోదాం, కార్యకర్తలు సన్నద్ధం కావాలి. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

పేజి 2లో

## నాపై దుష్ప్రచారాన్ని ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు:

### నవీన్ యాదవ్

- అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు." నా విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, సీనియర్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు.
- ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేశారు.
- ఈ రోజుతో ఎన్నికలు ముగిశాయి.



2 లో

### దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్: సీఎం చంద్రబాబు

- ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు.
- "విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది.
- దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోంది.
- పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోంది. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది.
- 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎకానమీ అవుతుంది.
- ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదు.

2లో


తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శనివారం నవంబర్ 15 2025

# సంపాదకీయం

## నిజమైన 'కేరళ కథ'

కేరళ దేశంలోనే దుర్భర దారిద్ర్యాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా, ప్రపంచంలోనే ద్వితీయ ప్రాంతంగా నిలిచి 2025 నవంబరు 1న చరిత్ర సృష్టించింది. 2021 మే 21న కేరళలో రెండవసారి ఏర్పడిన వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం (ఎల్.డి.ఎఫ్) తొలి క్యాబినెట్ సమావేశంలోనే దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకాన్ని (ఇ.పి.ఇ.పి) చేపడతామని



ప్రకటించింది. నాలుగున్నర సంవత్సరాల నిరంతర కృషి ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించింది.

ఈ పథకంలో భాగంగా 1032 స్థానిక సంస్థలు 64,006 కుటుంబాలను సర్వే చేసి 1,03,099 మంది దుర్భర పేదరికంలో ఉన్నట్లు గుర్తించారు. ఇలా రూపొందించిన జాబితా నుండి తదనంతర కాలంలో ఇతర రాష్ట్రాలకు వలస పోయిన వారిని, మరణించినవారిని, రెండు సార్లు నమోదైన పేర్లను తొలగించారు. మిగిలిన అందరినీ దుర్భర పేదరికం నుండి విముక్తి చేసింది ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం. భూమి, నివాస వసతి, ఆహారం, ఆరోగ్యం, వృత్తి నైపుణ్యాలను కల్పించడంతో పాటు సామాజిక సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే పత్రాలు అందజేసింది.

ఈ ఘన విజయాన్ని అధికారికంగా ప్రకటించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సంకుచిత ధోరణితో బహిష్కరించాయి. దుర్భర దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వం అనుసరించిన 'గుర్తింపు ప్రమాణాలపై' పనికిమాలిన సందేహాలు లేవనేత్తాయి. కేరళలో దుర్భర పేదరికం అనుభవిస్తున్న జనం ఇంకా ఉన్నారని చెబుతున్నాయి. అర్థవంతమైన కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు ప్రతిపక్షం చేస్తున్న రాజకీయ ప్రచారానికి లోనైనట్లు కనబడుతున్నది. కాబట్టి ఈ ప్రక్రియను సమగ్రంగా అవలోకించడం అత్యవసరమని భావిస్తున్నాను.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకాన్ని స్థానిక సంస్థలే ముందుండి అమలు చేశాయి. రాష్ట్రంలో 941 గ్రామ పంచాయతీలు, 87 మన్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు–మొత్తంగా 1034 స్థానిక సంస్థలు ఉన్నాయి. ఇందులో 1032 స్థానిక సంస్థలు%ౌ%దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వారిని గుర్తించడంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాయి. దాదాపు 100 శాతం స్థానిక సంస్థలు ఈ ప్రక్రియలో భాగస్వాములుగా ఉన్నాయి. ఇందులో 41 శాతం స్థానిక సంస్థలు కాంగ్రెస్ నాయకత్వంలోని యు.డి.ఎఫ్ పాలనలో ఉన్నాయి. ఈ సంస్థలు ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు చెందినవైనా దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేశాయి. అలాగే సంబంధిత శాఖ మంత్రిని ఆహ్వానించి మరీ తమ స్థానిక సంస్థ పరిధిలో దుర్భర దారిద్ర్య నిర్మూలన జరిగినట్లు ప్రకటించుకున్నాయి. అయినా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని రాజకీయం చెయ్యడం కోసం తమ పార్టీల పాలనలో ఉన్న స్థానిక సంస్థలు సాధించిన విజయాలను గుర్తించడానికి నిరాకరిస్తున్నాయి.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థలు గత నాలుగున్నర సంవత్సరాలుగా కృషి చేస్తున్నాయి. ఆ రోజు నుండి నిన్నా మొన్నటిదాకా నోరెత్తని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు హఠాత్తుగా ఈ రోజున అడ్డ సవాళ్ళు విసురుతున్నాయి. ఆ పథకానికి నిర్ణయించిన ప్రమాణాల గురించి గతంలో ఏనాడూ సందేహాలు లేవనెత్తలేదు. సలహాలూ, సూచనలు చెయ్యలేదు. అలాగే గత నాలుగేళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సర్వేలలో%ౌ% ఈ పథకానికి సంబంధించి ఏ మేరకు ప్రగతి సాధించినదీ వివరాలు పొందుపరిచినపుడు గానీ%ౌ%2023లో మధ్యంతర నివేదిక వెలువరించినపుడుగానీ%ౌ%ఈ పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు లేవనెత్తలేదు. అందుకే కేరళ ప్రజానీకం ఈ పార్టీలు ఇప్పుడు లేవనెత్తిన అభ్యంతరాలను విశ్వసించడం లేదు.

అయితే పేదరికానికి, దుర్భర పేదరికానికి మధ్య ఉన్న తేడాను ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరం మాత్రం ఉన్నది. రోజువారీ జీవితం గడపడానికి పెనుగులాడే వాళ్ళను మనం పేదలుగా పరిగణిస్తాం. వాళ్ళ సంపాదన ఆ రోజు తిండి గడవడానికి తప్పితే నివాస గృహాల మరమ్మతులు తదితర ఖర్చులకు ఎంతమాత్రం అక్కరకు రాదు. పేదలకు కనీస మౌలిక సౌకర్యాలు ఉంటాయి కానీ స్థిరమైన నికర ఆదాయాలు ఉండవు. రోజు గడవడమే వాళ్ళకు సవాలుగా ఉంటుంది. ఇటువంటి పేదలకు ఆసరా ఇవ్వడానికి కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయి. వారికి నివాస గృహాల కేటాయింపులు, రోజువారీ ఆదాయం లభించేలా వార్షిక ప్రణాళికలలో కేటాయింపులు జరుగుతాయి.

అలాగే మరో తరగతి పేదలకు బతుకు గడవడమే దుర్భరంగా ఉంటుంది. ఇందులో కొందరు పని చెయ్యలేని వారైతే, మరి కొందరు పనిచెయ్యగలిగినా ఇంటి సభ్యులు ఎవరన్నా మంచం పడితే పూట గడవడం దుర్భరంగా మారిన వాళ్ళు. తమ అసహాయతను బయటికి చెప్పుకోలేని వారు. ఇలాంటి వారు గ్రామ సభలకు హాజరు కాని కారణంగానో, ఎంపిక అయినప్పటికీ తగిన పత్రాలు లేని కారణంగానో ఈ పథకం నుండి తగిన లబ్ధి పొందలేకపోయి ఉండవచ్చు. బయట నుండి సాయం అందితే తప్ప వీరికి రోజువారీ జీవితం గడవదు.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం ద్వారా లబ్ధి పొందిన వారి గురించి తెలియడానికి ఒక ఉదాహరణ చెప్తాను. శివకుమార్ గల్ఫ్‌లో పని చేసి తిరిగి సొంత రాష్ట్రమైన కేరళకు చేరుకుని వార్తా పత్రికల పంపిణీ పనికి కుదిరాడు. సుగర్ వ్యాధి మూలంగా చేతి వేళ్ళు కొన్ని తొలగించాల్సి వచ్చింది. ఆ తర్వాత మోకాళ్ళ కింద భాగం వరకూ తొలగించారు. ఏ పనీ చెయ్యలేని ఆశక్తుడిగా మారాడు. ఒక స్వచ్ఛంద సంస్థ కేటాయించిన చిన్న గదిలో పదవ తరగతి చదివే తన బిడ్డతో కలిసి జీవిస్తున్నాడు. వాళ్ళ మూడు పూటలా తినే తిండి కేవలం రొట్టె మాత్రమే.

శివకుమార్ కులాంతర వివాహం చేసుకున్నాడు. కాబట్టి చుట్టాలు, పక్కాలు సాయానికి రాలేదు. భార్య వివిధ అనారోగ్యాల బారిన పడడంతో తాను ఆమెను సాకలేని పరిస్థితుల్లో పుట్టింటికి పంపించేశాడు. గతిలేక కుమారుడితో కలిసి చిన్న గదిలో నివసిస్తున్నాడు. పిల్లాడు స్కూలు ముగిశాక పూలకొట్టులో పని చేస్తూ వచ్చిన డబ్బుతోనే ఇద్దరి తిండి, తన స్కూలు ఖర్చులు గడుపుకుంటున్నాడు.

దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం కింద ప్రభుత్వం ఆ కుటుంబానికి భూమి, నివాస గృహం కేటాయించడంతో పాటు వైద్యానికి, కుమారుడి చదువుకి తగిన ఆర్థిక సాయం అందించింది. పిల్లవాడు పది, పన్నెండు తరగతులు మంచి మార్కులతో పాసయ్యాడు. శివకుమార్ భార్య తిరిగి ఆ ఇంటికి చేరింది. ఆమెకు కుట్టుమిషను అందచేశారు. ఈ రకంగా హుందా అయిన జీవితం గడుపుతున్నారు. దుర్భర దారిద్ర్య నిర్మూలనా పథకం కింద గౌరవప్రదంగా జీవితం గడపడానికి వేలాది మందికి మరో అవకాశం దక్కింది.సమాజంలో ఇటువంటి వారిని గుర్తించి వారికి తగిన సాయం అందించగలిగిన ప్రభుత్వమే నిజమైన ప్రజాస్వామిక ప్రభుత్వం. నోరూ వాయీ లేని ఇటువంటి అణగారిన ప్రజానీకానికి ప్రభుత్వం అండగా నిలబడడం ద్వారా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతున్నది. కేరళ వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వం గొంతు లేని వారికి గొంతుకనిచ్చింది. అందుకే కేరళ ప్రభుత్వం అమలు చేసిన దుర్భర దారిద్ర్య పేదరిక నిర్మూలనా పథకం మిగిలిన అన్ని పథకాలకన్నా భిన్నంగా నిలిచింది.మన దేశంలో పేదరిక ఉపశమన పథకాలు కొన్ని దశాబ్దాలుగా అమలవుతున్నాయి. కాని, అధికార యంత్రాంగం దృష్టికి రాని నిస్సహాయులను గుర్తించి వారికి తగిన లబ్ధి చేకూర్చడంలో కేరళ ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నది. అధికార యంత్రాంగం సంప్రదాయ పరిధులను దాటి ఈ కర్తవ్యాన్ని చేపట్టే విధంగా ప్రోత్సహించింది. ఈ మొత్తం ప్రక్రియలో అధికార గణం, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకత్వం ఒక నూతన సంస్కృతిని అలవరచుకున్నది. ప్రజా క్షేత్రంలో కూడా ఈ మార్పు కనబడుతున్నది.కాలం గడిచేకొద్దీ తిరిగి దుర్భర పేదరికం తలెత్తదా అంటే తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం ఇ.పి.ఇ.పి–2.0 పథకాన్ని రూపొందించాలని నిర్ణయించింది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. అలాగే ప్రస్తుత లబ్ధిదారులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం.. కవిత ఆసక్తికర పోస్టు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. " కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె ట్వీట్ చేశారు. ఇవాళ వెలువడిన జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

## నాపై దుష్ప్రచారాన్ని ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. 24,729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన ఆయనకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు." నా విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, సీనియర్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేశారు. ఈ రోజుతో ఎన్నికలు ముగిశాయి. అందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దాం. భారత రాష్ట్రసమితి నేతలు నాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆ పార్టీ చేసిందేమీ లేకనే ప్రచారంలో చెప్పుకోలేదు. కేవలం నా గురించి దుష్ప్రచారం చేసి గెలవాలని %దీ=ా% చూసింది. అన్ని దుష్ప్రచారాలను ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయి. నన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు. నియోజకవర్గ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా" అని తెలిపారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

## ఫలితాలు నిరుత్సాహ పరిచాయి..

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం %దీ=ా% మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ఈ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడాం..**

"వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు. అటు ప్రజాక్షేత్రం, ఇటు సోషల్‌మీడియాలోనూ మేము పనిచేస్తున్నాం.

ఈ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడాం. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసు. వాటి గురించి నేను మాట్లాడను. ప్రచారం ముగిసే వరకూ ఒకరకంగా.. ముగిశాక మరో రకంగా జరిగాయి"

**అప్పుడు కాంగ్రెస్ ఒక్క సీటు గెలవలేదు**

"2014–23 మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. కాంగ్రెస్, భాజపా ఎన్ని రకాలుగా కవ్వించే ప్రయత్నం చేసినా సంయమనం పాటించాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం"


**ఇదొక చిన్న సెట్ బ్యాక్ మాత్రమే..**

"జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా దీటుగా ఎదుర్కొని మంచి ఓటింగ్ సాధించాం. ఒక పార్టీ డిపాజిట్ కోల్పోయే పరిస్థితి వచ్చింది. దొంగ ఓట్ల గురించి స్పష్టమైన ఆధారాలు ఇచ్చాం. పోలింగ్ రోజు మా అభ్యర్థి పట్టుకున్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు సమాధానం చెప్పాలి. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో" అని కేటీఆర్ అన్నారు.

## జూబ్లీహిల్స్ విజయం

మొదటి పేజీ తరువాయి

ఆయన వ్యవహార శైలిని ప్రజలు గమనించారు. భూ కంపానికి ముందు వచ్చే ప్రకంపనగా జూబ్లీహిల్స్ ఫలితాన్ని చూడాలి. తీరు మారకుంటే భూకంపం వంటి ఫలితాలు భాజపాకి వస్తాయి. రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రులు కలిసి రావాలి. రాష్ట్ర



ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చే బాధ్యత కేంద్రమంత్రులు, భాజపా ఎంపీలపై ఉంది.

### కేటీఆర్.. అహంకారం తగ్గించుకోవాలి..

అసూయ తగ్గించుకోవాలని ప్రతిపక్ష నేతకు సూచిస్తున్నా. అధికారం పోయినా.. కేటీఆర్‌లో అహంకారం, అసూయ పోలేదు. పదవులు ఎవరికీ శాశ్వతం కావు. కేటీఆర్ తన అహంకారాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా చాలా ఏళ్లు రాజకీయాలు చేయాల్సి ఉంది. ఫేక్ న్యూస్ రాయించి.. ఫేక్ సర్వేలు చేయించుకొని భ్రమలో బతకొద్దు. భారత రాష్ట్ర సమితి ఓడిపోతుంది.. భాజపాకు డిపాజిట్ రాదని ముందే చెప్పా. జూబ్లీహిల్స్‌లో మాకు మద్దతు ఇచ్చిన ఎంఐఎంకు ధన్యవాదాలు. అసదుద్దీన్ ఒవైసీకి కాంగ్రెస్ కార్యకర్తల పక్షాన ధన్యవాదాలు. ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి పొత్తులు, మద్దతు ఉంటుంది. బిహార్ ఫలితాలను ఇంకా నేను సమీక్షించలేదు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరు, ఆయన ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదు. కేసీఆర్ గురించి ఇప్పుడు స్పందించాల్సిన అవసరం లేదు. వచ్చే పదేళ్లపాటు కాంగ్రెస్ పాలిస్తుంది.. మార్పు చేసి చూపిస్తాం" అని సీఎం అన్నారు. సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు.

## బీహార్‌లో నితీశ్ ఏకచ్ఛత్రాధిపత్యం.

మొదటి పేజీ తరువాయి

**ఎన్డీయేతో బంధంలో దాగుడుమూతలు**

మోదీ రాకతో బిహార్ రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రధాని మోదీతో బిహార్ సీఎం నీతీశ్‌కు తొలినాళ్లలో గొప్ప స్నేహం లేదు. గుజరాత్ అల్లర్లలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో ఆ రాష్ట్ర సీఎంగా ఉన్న మోదీతో కలిసి 2010 ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి కూడా నీతీశ్ ఇష్టపడలేదు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో భారీ విజయం సాధించడంతో.. బిహార్‌లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ సీఎం పదవికి నీతీశ్ రాజీనామా చేశారు. జీతన్‌రామ్ మాంఝీని సీఎంగా చేశారు. 2015 ఎన్నికలకు ముందు తిరిగి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ ఏడాది కాంగ్రెస్, ఆర్జేడీతో జేడీయూ ఎన్నికల బరిలోకి దిగి విజయం సాధించింది. కానీ ఆ తరవాత ఆ స్నేహాన్ని కాదనుకున్న నీతీశ్ తిరిగి ఎన్డీఏ గూటికి చేరారు. 2022 ఎన్నికల తర్వాత మళ్లీ ఆర్జేడీతో జట్టు కట్టిన ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తిరిగి ఎన్డీఏలోకి వచ్చారు. ఏడాది క్రితం జరిగిన ఆ ఎన్నికలతో కేంద్ర ప్రభుత్వంలో అత్యంత కీలకంగా మారారు. వాస్తవానికి నీతీశ్ ఇమేజ్‌తో పోటీపడే నేత భాజపాలో కూడా లేకపోవడంతో.. ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన చేయకపోయినా.. ఆయన నేతృత్వంలోనే ఎన్నికలకు వెళుతున్నట్లు స్వయంగా మోదీ, అమిత్‌షా ఇటీవల ప్రకటించారు.

**ప్రజానాడి తెలిసిన నేత..**

రాజకీయ నేతగా నీతీశ్‌ది వినూత్న శైలి. ప్రతి ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా ఆలోచిస్తారు. ఓసారి జంగల్‌రాజ్ నిర్మూలన అంటే, మరోసారి వెనుకబడిన వర్గాల సంక్షేమం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 125 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలుచేస్తున్న ప్రభుత్వం.. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రారంభించింది. రాష్ట్రంలోని మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేసింది. దీంతోపాటు ఉపాధిపై అధికంగా దృష్టిపెట్టిన అజెండాను ప్రకటించారు. ఇవన్నీ ఎన్డీఏకు కలిసొచ్చాయి. మరోసారి నీతీశ్ సీఎం పీఠం ఎక్కేందుకు బాటలు పరిచాయి.

## త్వరలో ఏపీలో డ్రోన్ ట్యాక్సీలు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు అభివృద్ధి చేస్తామన్నారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం సాయం అందించాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్‌వర్మ, మంత్రులు టీజీ భరత్, జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. ఐటీ భవిష్యత్ అవకాశాలను సీఎం అందిపుచ్చుకున్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కితాబిచ్చారు. డ్రోన్లు, స్పేస్, క్వాంటం, ఏఐలోనూ సీఎం ముందంజలో ఉన్నారని చెప్పారు. దేశంలో తొలిసారి డ్రోన్, స్పేస్ సిటీల ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

"కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం కాబోతోంది. డ్రోన్ సిటీలో టెస్టింగ్– సర్టిఫికేషన్ సెంటర్లు, 25 వేల మందికి శిక్షణ ఇచ్చేలా వసతులు కల్పిస్తాం. డ్రోన్ సిటీ ఏర్పాటుతో 40 వేలకు పైగా ఉద్యోగావకాశాలు వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 50 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాం. సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో దేశంలో తొలిసారి స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం.

స్పేస్ సిటీతో అంతరిక్ష రంగంలో పరిశ్రమల భాగస్వామ్యం పెంపే లక్ష్యం. దీని వల్ల పదేళ్లలో రూ.25వేల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 35 వేల మందికి ఉపాధి లభిస్తుంది. స్పేస్ పాలసీలో భాగంగా స్పేస్ టెక్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. డ్రోన్, స్పేస్ సిటీలతో భారత వైమానిక– అంతరిక్ష రంగాల్లో కొత్త శకం ఆరంభం కాబోతోంది. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనకు డ్రోన్, స్పేస్ సిటీలు కీలకం. స్పేస్ సిటీకి సంబంధించి బ్లూ స్పేస్, ఎథర్నల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్, అల్గోబోటిక్స్, సెన్సెల్మేజ్, అకిన్ అనలిటిక్స్ సొల్యూషన్, ఏర్వేస్ ఇండస్ట్రీస్‌తో ఎంవోయూలు కుదిరాయి" అని గోయల్ పేర్కొన్నారు.

## దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

విశాఖ: దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు.

"విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోంది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోంది. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎనానమీ అవుతుంది. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ప్రకటించిన లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ రూ.లక్షా పది వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇది మరో భారీ పెట్టుబడి అని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్ రంగాల్లో బ్రూక్‌ఫీల్డ్ పెట్టుబడులు పెడుతున్నట్లు వివరించారు. రియల్‌ఎస్టేట్, బీసీసీలు, ఇన్‌ఫ్రా, పోర్టుల్లోనూ పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ప్రకటించిన లోకేశ్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ రూ.లక్షా పది వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇది మరో భారీ పెట్టుబడి అని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్ రంగాల్లో బ్రూక్‌ఫీల్డ్ పెట్టుబడులు పెడుతున్నట్లు వివరించారు. రియల్‌ఎస్టేట్, బీసీసీలు, ఇన్‌ఫ్రా, పోర్టుల్లోనూ పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

# మియాపూర్ త్రివేణి 'క్రీడోత్సవ్'లో బాలల విజయ సంబరం!

## - భవిష్యత్ ఛాంపియన్‌లకు స్ఫూర్తినిచ్చిన పర్వతారోహకురాలు అన్విత!







**తెలుగు వెలుగు మియాపూర్ (నవంబర్ 14):**
స్థానిక మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన త్రివేణి ప్రైమరీ స్కూల్స్ విద్యార్థుల 'క్రీడోత్సవ్' ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆటపాటలు, ఉత్సాహం, విజయకాంక్ష కలగలిసి ఈ సంబురాలు విద్యార్థుల్లో సరికొత్త స్ఫూర్తిని నింపాయి.

ఈ వేడుకలకు త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి, ప్రముఖ పర్వతారోహకురాలు, విమెన్ పురస్కార్ అవార్డు గ్రహీత పడిమితి అన్విత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, "విద్యార్థులు క్రీడలు, యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుంటే, వారు చేసే ప్రతీ పనిలోనూ విజేతలుగా నిలుస్తారు," అని ఉద్ఘాటించారు. కేవలం చదువులే కాకుండా శారీరక దారుఢ్యం కూడా విజయానికి సోపానమని నొక్కి చెప్పారు.

పర్వతారోహకురాలు పడిమితి అన్విత మాట్లాడుతూ, "ఆటలు ఆడే బాల్యం నుండే భవిష్యత్ విజేతల ఆచరణ సాధ్యమవుతుంది. పిల్లలు ఎంచుకున్న ఆటలలో మరింత ప్రావీణ్యత సాధించాలి, అప్పుడే వారు నిజమైన ఛాంపియన్స్గా ఎదుగుతారు," అని భవిష్యత్ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చారు. అన్విత మాటలు మైదానంలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి.

ఈ సందర్భంగా వివిధ త్రివేణి పాఠశాలల నుండి హాజరై అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డా. వీరేంద్ర చౌదరి మరియు పడిమితి అన్వితల చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు.

అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ పోటీలలో, అన్ని జోన్ల విద్యార్థులను అధిగమించి, ఓవరాల్ ఛాంపియన్స్గా మియాపూర్ జోన్ త్రివేణి విద్యార్థులు నిలిచి, ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల సీఆర్‌వోలు, జాట్ టీం సభ్యులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. బాలల కేరింతలు, విజయాల ఆనందం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ 'క్రీడోత్సవ్' వేడుకలు చిరస్మరణీయంగా ముగిశాయి.

# బొబ్బిలి ప్రవీణ్ ఔదార్యం..! పేద విద్యార్థుల ఫీజులు చెల్లింపు



షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, కోకో ప్లామ్ రిసార్ట్ అధినేత బొబ్బిలి ప్రవీణ్ కుమార్ ఎంతో ఓదార్యంతో పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు చెల్లించారు. శుక్రవారం ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి మనోహర్ చేతుల మీదుగా 74 వేల రూపాయలను బ్రిలియంట్ పాఠశాల యజమాని ప్రభాకర్ రెడ్డికి అందజేశారు. బ్రిలియంట్ పాఠశాలలు ప్రైవేట్ విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు పేద విద్యార్థుల ఫీజులను బొబ్బిలి ప్రవీణ్ చెల్లించారు. పేద విద్యార్థుల అవసరాల దృష్టిలో పెట్టుకొని తన వంతు సహకారంగా ఎంతో సహృదయంతో ఫీజులు చెల్లించిన బొబ్బిలి ప్రవీణ్ ను ఎంఈఓ మనోహర్ అదే విధంగా బ్రిలియంట్ పాఠశాల యజమాని ప్రభాకర్ రెడ్డిలు అభినందించారు. మానవసేవే మాధవసేవగా భావించి బొబ్బిలి ప్రవీణ్ ఎన్నోసేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమని వారు కొనియాడారు..

# మన్మర్రి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**తెలుగు వెలుగు నవంబర్ 14**
షాబాద్ మండలంలోని మన్మర్రి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను మరియు తల్లిదండ్రుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విద్యాశాఖ ఆదేశానుసారం ఈరోజు పాఠశాలలో బాలల దినోత్సవం మరియు తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించి,విద్యార్థులు ఆనందకరమైన బాల్యాన్ని అందించడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమైనదని,పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల యొక్క సహకారం ఎల్లప్పుడూ ఉండాలని,పిల్లలు చేసేటటువంటి చిన్న ప్రయత్నాలను సహితం తల్లిదండ్రులు ఎప్పుడు అభినందించాలని, విద్యార్థుల యొక్క ప్రగతిని మరియు వారి ప్రయత్నాలను తల్లిదండ్రులు ఎప్పుడు ప్రోత్సహించే విధంగా ఉండాలని తెలిపి,పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులు, కమ్యూనిటీ భాగస్వామ్యం ఉండాలని తద్వారా విద్యార్థుల ప్రగతికి పాఠశాల మొక్క అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించి ప్రత్యేకమైనటువంటి వంటకాలతో విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు మధ్యన భోజనం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్,ఉపాధ్యాయురాలు వెంకటమ్మ మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్, అంగన్వాడీ టీచర్ చైతన్య, తల్లిదండ్రులు అంతారం నరసింహులు, రాధిక ,బాలమణి,నజీయాబేగం, మానెమ్మ ,యాదమ్మ , నరసింహ,సోని,సతీష్,రవి, సురేష్,శ్యామలమ్మ మల్లమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి మార్గదర్శకులు!-జారె




**14.11.2025-శుక్రవారం**
దమ్మపేట,ములకలపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నారుల హక్కులను కాపాడటానికి, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడానికి మనవంతు కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని, పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు, అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రి ఉచితంగా అందిచాలను సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉన్న వారి ద్వారా పలు పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే విద్యాసామాగ్రిని అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అదిలాబాద్ బ్యూరో /మంచిర్యాల 14 నవంబర్ తెలుగు వెలుగు**
ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి శాంతి కపోతాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, తదనుగుణంగా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత చదువులకు పాఠశాల విద్య పునాది వంటిదని, పాఠశాలలలో విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని తెలిపారు. పాఠశాలలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ఖాళీ సమయంలో విద్యార్థులకు చదువు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గుర్రం రాజేష్ గౌడ్ తన సొంత ఖర్చుతో పాఠశాలలో బోర్, పింఛన్ తో కూడిన ప్రహరీతో పాటు విద్యార్థులకు సౌకర్యవంతంగా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శిఖర స్థాపన

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 14:**



జహీరాబాద్ సమీపంలోని మునిపల్లి మండలం అంత్వార్ గ్రామంలో శ్రీ జీవన్ముక్త మహారాజ్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు శిఖర ప్రతిష్టాపన వైభవంగా జరిగింది. ఈ నెల 14 నుండి 18 వ తేది వరకు కొనసాగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు శిఖర స్థాపనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తి రస కీర్తనలు, పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ ఉత్సవంలో అంత్వార్ గ్రామ ప్రజలతో పాటు మునిపల్లి, సదాశివపేట, సంగారెడ్డి, జహీరాబాద్ కు చెందిన భక్తులు పాల్గొన్నారు. శ్రీ జీవన్ముక్త సంస్థానం బాధ్యులు జ్ఞానేశ్వర్ మహారాజ్ ( బాలరాజు) భక్తుల సౌకర్యార్థం మహాప్రసాదాన్ని వితరణ చేశారు. కాగా శనివారం నాడు జరుగనున్న గరుడ సేవ, ఆదివాటం మహాపూజ, సోమవారం గోపాల కాల చివరి రోజైన మంగళవారం నాడు రథోత్సవ కార్యక్రమం అత్యంత ప్రతిష్టత్మకంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పొరుగు రాష్ట్రాల భక్తులు సైతం హాజరు కానున్నట్లు మహారాజ్ వివరించారు.

# డబుల్ బెడ్ రూమ్ సముదాయాల్లో మౌలిక ఆధ్యాత్మిక వాతావరణ అభివృద్ధి దిశగా అడుగులు

» సముదాయాల్లో మసీదు స్థలం, వీధి దీపాలు, స్మశానవాటిక ఏర్పాటుపై సానుకూల స్పందన
» ప్రజల అవసరాలు, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్
» డబుల్ బెడ్ రూమ్ వాసులతో సమావేశంలో వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధి




**పేట్ బషీరాబాద్, నవంబర్ 14 తెలుగు వెలుగు**
డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మౌలిక వసతులతో పాటు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడానికి మేము కట్టుబడి తో ఉన్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ స్పష్టం చేశారు. సముదాయాల అభివృద్ధి, ప్రజల అవసరాలపై దృష్టి నిలిపేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు సమస్యలను వివరించారు. సముదాయాల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో మసీదు నిర్మాణానికి స్థలం కేటాయించాలి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలి, అలాగే స్మశానవాటిక కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలంటూ లబ్ధిదారులు వినతి పత్రాలను సమర్పించారు. ప్రజల అభ్యర్థనలు విన్న వెంటనే ఎమ్మెల్యే వివేకానంద్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని వెల్లడించారు. ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ చెప్పారు"డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలు కేవలం నివాస ప్రాంతాలు కాదు, సమగ్ర అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు సౌకర్యం సహా అనేక మౌలిక వసతులు ఏర్పాటు చేశాం అని చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సదుపాయాలను అందిస్తాం. ప్రజలకు లభించిన ఇళ్లు మరింత సౌకర్యాలతో ఉన్న జీవన వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి కొనసాగుతుంది," అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు క్రిష్ణ, ధారా మహేష్, డబుల్ బెడ్ రూమ్ వాసులు గోపి, దుర్గేష్, స్వర్ణ, రాజు, కృష్ణ, అబ్దుల్ హాఫీజ్, అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ జిలాని, షేక్ అక్రమ్, షేక్ పెరోజ్, మహమ్మద్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి పొలిటికల్ ఫ్రెండ్ గ్రేటర్ అధ్యక్షుడిగా గమ్డోల్ల దామోదర్ గౌడ్...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ పొలిటికల్ రెంట్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా గండోల్ల దామోదర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ పొలిటికల్ ఫ్రంట్ బాలగౌ నీ బాలరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఏరియాలో డివిజన్ స్థాయి నుండి పటిష్ట పరచడానికి సాయి శక్తుల కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రేటర్ అధ్యక్షులుగా నియమితులైన దామోదర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి కట్ట పెట్టినందుకు రాజకీయంగా సామాజికంగా బీసీల ఎదుగుదల కోసం శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని డివిజన్లో పటిష్టత చేసి బీసీల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ!

» ప్రధానోపాధ్యాయురాలిగా దుర్గం అమ్ములు





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
భారతదేశ మొదటి ప్రాధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సంధర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలం, మొట్లపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం పిల్లల ఆటపాటలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఆ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న దుర్గం అమ్ములు ప్రధానోపాధ్యాయురాలిగా, ఇతర పిల్లలు ఉపాధ్యాయులుగా చక్కగా ముస్తాబై, చురుకుగా ఆనందంగా బోధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా పాల్గొనే పిల్లలు ఆయా సబ్జెక్టులలో వచ్చే సందేహాలను ఉపాధ్యాయుల సమక్షంలో నివృత్తి చేసుకుంటూ చాలా చక్కగా వారు ఎంచుకున్న పాఠ్యాంశాన్ని నేర్చుకుని పిల్లలకు చాలా చక్కగా బోధించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనను అబ్జర్వేషన్ చేస్తూ, క్లాస్ రూమ్ మేనేజ్ మెంట్, విద్యార్థుల అప్పియరెన్స్, బోధన వివరణ, హోమ్ వర్కు విభాగాలలో పిల్లలను బోధన ప్రగతిని నమోదు చేసి, మంచి ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత మాట్లాడారు. మన మొదటి ప్రధాని నెహ్రూకి పిల్లలంటే చాలా ఇష్టమని, అందువల్ల మనం ప్రతి సంవత్సరం నవంబర్ 14న ఆయన జయంతి సంధర్భంగా పిల్లల స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయులు బోధనలో పాల్గొనే విద్యార్థులు చాలా చక్కగా ముస్తాబై వచ్చి ఆనందంగా బోధన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారన్నారు. బోధనలో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు, ఆశీస్సులు తెలియజేశారు. ప్రతి తరగతిలో సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలలో, మరియు ఆటలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన పిల్లలకు బ్యాడ్జీలు అంధించి పిల్లలను ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ దుర్గం కావ్య, ఉపాధ్యాయులు మహేష్, సురేందర్, శ్రీధర్, సునితా దేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ మద్దతుతోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు

» బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడంతో..తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించినందు వల్ల బీసీ సమాజమంతా ఏకమై నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలొచ్చినప్పుడల్లా బీసీ సమాజాన్ని విడదీసి ఎన్నికల్లో లబ్ది పొందాలనుకునే పార్టీలకు ఇది గుణపాఠంగా ఆయన అభివర్ణించారు. బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్న శత్రువెవడో..మిత్రుడెవడో బీసీ సమాజం అర్థం చేసుకుందని, విభజించు-పాలించు అనే పద్ధతిలో అగ్రవర్ణాలు కుట్రలు పన్నుతుంటే..సమైక్యంగా ఉందాం..సమాజాన్ని ఏలుదాం అనే సిద్ధాంతంతో బీసీలంతా కులాలకతీతంగా, పార్టీలకతీతంగా, బీసీ ఎజెండాతో రిజర్వేషన్ల సాధనకై నడుం బిగించారన్నారు. బీసీ అభ్యర్థికి టికెట్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ బీసీ సెంటిమెంట్ ను గౌరవించడం వల్లనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు సాధ్యమైందన్నారు. అగ్రవర్ణాలకు టికెట్లు ఇచ్చిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను బీసీ సమాజం కాలగర్భంలో కలిపిందని, బీసీలకు ఇప్పటికైనా విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి..కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని, లేకుంటే బీజేపీని తెలంగాణలో భూస్థాపితం చేస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు. అందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికే ఉదాహరణగా తీసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బీసీ సమాజమంతా బీజేపీ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టారని, ఈ పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.

# శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..




» ముఖ్య అతిథులుగా పాఠశాల అధినేత డాక్టర్ లయన్ ముచ్చ రాజిరెడ్డి- కరెస్పాండెంట్ అరుణ రెడ్డి









**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా పాఠశాల అధినేత ముచ్చ రాజిరెడ్డి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అన్ని అకాడమిక్, లెటర్స్ కాంపిటీషన్స్ లైక్ ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్స్, స్టోరీ టెల్లింగ్. కల్చరల్ ప్రోగ్రామ్స్: స్కిట్, ఫోక్ డాన్స్, సోలో అండ్ గ్రూప్ సాంగ్స్ వీటిలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం శ్రీనివాస రామానుజన్ ఒలంపియాడ్ స్కూల్ అధినేత డాక్టర్ లయన్ ముచ్చరాజిరెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు అని, విద్యార్థులు గొప్పగా కలలుకని వాటిని సాకారం చేసుకుని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ ముచ్చ అరుణ రాజి రెడ్డి విద్యార్థుల ఉద్దేశించి పాఠశాల ప్రతిభను ఇలా అందమైన వేదికపై చూడడం ఎంతో ఆనందంగా ఉందని, పిల్లల అభివృద్ధి కోసం పేరెంట్ సహకారం ఎంతో అవసరం దీనికి మద్దతిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు అని అన్నారు. ఈ కాంపిటీషన్స్ లో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు సహజం..సమాజ సేవలు శాశ్వతం

» చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్
» బదిలీపై వెళ్తున్న రైటర్, మహిళా కానిస్టేబుల్ కు శాలువాతో ఘన సత్కారం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
చేస్తున్న ఉద్యోగంలో బదిలీలు సహజమని..కానీ మనం చేస్తున్న సమాజ సేవలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా రైటర్ గా డ్యూటీ చేసిన మోహన్ వరంగల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్ కు మరియు మహిళా కానిస్టేబుల్ గా పనిచేసిన భవాని టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ బదిలీపై వెళుతున్న వారికి శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. పోలీసులు అంటేనే సమాజంలో ప్రజలను రక్షించే భటులని, ఈ క్రమంలో మనం చేస్తున్న వృత్తి కఠినత్వంలో ఉన్న..సమాజానికి మేలు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మనం చేస్తున్న ఉద్యోగంలో ప్రజల సేవకుడిగా మన్ననలు పొందడం ఎంతో అదృష్టమని..అలాంటి కోవలోకి బదిలీపై వెళుతున్న రైటర్ మోహన్, మహిళా కానిస్టేబుల్ భవాని వస్తారన్నారు. వారు ఎక్కడ విధులు నిర్వహించిన మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదంతో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆకాంక్షించినట్లు సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ బోరగాల అశోక్ లు తెలిపారు.

# రేపు జరిగే 'గోపా" కార్తీక వన భోజనాల కార్యక్రమానికి గౌడ కులస్తులంతా తరలిరావాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
హన్మకొండ నయీమ్ నగర్ బీసీ కార్యాలయంలో శుక్రవారం గోపా హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర రాజు గౌడ్ మాట్లాడారు. ఈ నెల16న ఆదివారం ఖిలా వరంగల్ మధ్యకోట చిల్డ్రన్ పార్క్ లో 23వ, గోపా కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనభోజనాలను నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంలో పిల్లలకు, పెద్దలకు ఆటలు, పాటలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొంటున్నారని, కావునా గౌడ ఉద్యోగస్తులు, గౌడ సంఘం నాయకులు, గోపా సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సఖ్యలో హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, గునిగంటి రమేష్, నాల్లమ్ ఆనంద్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థికి స్టడీ సిలబస్ బుక్స్ అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
మెడికల్ విద్యలో ప్రతిభ కనబర్చి ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి విద్య శ్రీ కి తొలి సంవత్సరం పాఠ్యపుస్తకాలను బాల సముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి అందజేశారు. పేద కుటుంబాల నుంచి ఉన్నత విద్యలో ముందుకు సాగుతున్న విద్యార్థులకు అండగా నిలవడం నాయిని విశాల్ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. విద్యశ్రీ లాంటి ప్రతిభావంతులకి సహాయం చేస్తూ విద్యాభివృద్ధికి ట్రస్ట్ కొనసాగింపుగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ కు ఘనంగా నివాళు లర్పించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య న్యూ ఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, ఆ మహానీయ నాయకుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. నెహ్రూ స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకున్నారు. ఆయన పథం దేశనిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. నెహ్రూ జయంతి అదే సమయంలో దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నందున చిన్నారులందరికీ డాక్టర్ కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత భవిష్యత్తు అయిన పిల్లలు విజ్ఞానంలో, సృజనాత్మకతలో ముందుకు సాగాలని, వారి కలలు నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.

# నేషనల్ ఓపెన్ కరాటే పోటీలకు ఆహ్వానం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
జీవీఆర్ కరాటే అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు, అంబర్ పేట నియోజకవర్గం ఇన్చార్జీ డాక్టర్ రోహిణ్ రెడ్డిలను అకాడమి డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నేత దేవిరెడ్డి విజితారెడ్డి, జి. అమృతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వేముల మహేందర్ గౌడ్

» మొగుళ్ళపల్లి మండలానికి దక్కిన అరుదైన గౌరవం
» ఉద్యమ పోరాట యోధుడు కి జై గౌడ్ రాష్ట్ర కమిటీలో చోటు



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలానికి అరుదైన గౌరవం దక్కింది. నిరంతరం పోరాడే పోరాట యోధుడికి జై గౌడ్ ఉద్యమంలో చోటు లభించింది. జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వేముల మహేందర్ గౌడ్ ను నియమించినట్లు, జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ లు శుక్రవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి మండలంలో ని గౌడ కులస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తన నియామకాన్ని ఉద్దేశించి వేముల మహేందర్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. జై గౌడ్ ఉద్యమంలో జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తూ..గౌడ సంఘం సమస్యలపై పోరాడుతూ..గౌడ్ లను ఐక్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించినందుకు..అధిష్టానం గుర్తించి తనపై ఎంతో నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించినందుకు, అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా..జై గౌడ్ ఉద్యమాన్ని పటిష్టం చేస్తానన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన గౌడ బాంధవ్యులందరికీ పేరుపేరునా మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీహార్ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయ ఢంఖా

»మోడీ, నితీష్ కుమార్ ల కూటమినే నమ్మిన బీహార్ ప్రజలు
»బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**
ఎన్నో అంచనాల మధ్య నెలకొన్న బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో తేజస్వి యాదవ్, రాహుల్ గాంధీ కూటమి ఈ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తుందని, ఎన్నో సర్వేలు చెప్పాయని, కానీ కేవలం ఒక్క నెల రోజుల వ్యవధిలోనే వాటన్నింటినీ కూడా పటాపంచలు చేస్తూ..మోడీ నితీష్ కుమార్ ల కూటమి తమ యొక్క వ్యూహాలతో.. బీహార్ ప్రజల నాడిని తెలుసుకొని.. వాటికను గుణంగా ఎన్నికల్లో బీహార్ రాష్ట్రం యొక్క ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని..ఈసారి ఎన్డీఏ కూటమిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా కాశ్మీర్ టు కన్యాకుమారి, కామాఖ్య నుంచి ద్వారక వరకు భారతదేశంలో ఉన్న ప్రతి పౌరునికి కూడా నరేంద్ర మోడీపై ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ పెండ్లి మల్లారెడ్డి తెలియజేశారు.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

- పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పే నిదర్శనం
- స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలు చేస్తూ.. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్టేషన్ఘన్పూర్ మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 198 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 1కోటి 05 లక్షల 37వేల 250 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అంతకు ముందు భారత దేశ తొలి ప్రధాని, భారత రత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి నెహ్రూ అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో ఎన్ని రకాల దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అడ్డుకోలేక పోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అందరి అంచనాలను తలకిందుకు చేస్తూ సుమారు 25వేల భారీ మెజారిటీతో విజయం సాధించారాని తెలిపారు. హైదరాబాద్ మహా నగరంలో జరిగిన రెండు ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని వెల్లడించారు. జూబ్లీహిల్స్ అంటే మినీ ఇండియా అని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బికారి నుండి బిలినియర్ వరకు ఉంటారని తెలిపారు. అన్ని వర్గాల, అన్ని రాష్ట్రాల వారు ఉండే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనం లాంటిదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూబ్లీహిల్స్ తీర్పును స్ఫూర్తిగా తీసుకోని మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. డిసెంబర్ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉందని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు లాప్స్ అయ్యే అవకాశం ఉందని అన్నారు. కావున డిసెంబర్ లోగా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తీసుకువచ్చిన 1400కోట్ల అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని సూచించారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మొదలుకొని ముఖ్యమంత్రి వరకు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు కల్వకుంట్ల కుటుంబంలో వారి ఆస్తులెంతో వారికే తెలియదని ఏద్దేవా చేశారు. ప్రస్తుతం కల్వకుంట్ల కుటుంబంలో వాటాల కోసమే కవిత పార్టీ నుండి బయటకు వచ్చిందని అన్నారు. ఇది నేను అంటుంది కాదని కవిత చేసిన ఆరోపణలే చెప్తున్నాని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేయడం కాదని,కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్ లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ లో నిర్మించే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి 1100 వందల కోట్లు మంజూరు చేస్తే అవి సరిపోవని అంచనాలను 1700 వందల కోట్లకు పెంచిన హరీష్ రావు 500 కోట్లను అక్రమంగా దోచుకున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఇతర ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వెంటే ఉన్నారు

**63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి**





జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయంతో.. రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని మరోసారి నిరుపతమైందని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి అన్నారు. నవంబర్ 11న జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయదుందుభి మోగించగానే.. శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్ వద్ద నేతలతో కలిసి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి గెలుపు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి, బాణసంచా వెలుగుల మధ్య గెలుపు సంబరాల వేడుకలు అంబరాన్ని అంటాయి. అనంతరం 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బడుగు, బలహీన వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని సయ్యద్ రజాలి అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ బిలాల్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దునూరి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల నాగేష్, తమ్మడి మానస మధు, సయ్యద్ ఆసిఫ్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కార్యాలయంలో.. కాంగ్రెస్ గెలుపు సంబరాలు

» అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు
» కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ హన్మకొండ జిల్లా చైర్మెన్ లాడే రమేష్ ఆధ్వర్యంలో..

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**




హన్మకొండ అదాలత్ కోర్ట్ ప్రాంగణంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ హన్మకొండ జిల్లా చైర్మెన్ లాడే రమేష్ ఆధ్వర్యంలో జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో.. న్యాయవాదులు స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ టీ-పీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తోగరు జగన్మోహన్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ -చైర్మెన్ నల్ల మహాత్మా, వరంగల్ జిల్లా కోర్ట్ జి పి పోతారాజు రవి, హన్మకొండ సాబ్ కోర్ట్ ఏ జి పి తోట రాజుకుమార్, టీ-పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రజోజు. వేణుగోపాల్, సూర్య రావు, రమేష్, ఆశీర్వాదం, ప్రదీప్ కుమార్, హన్మకొండ ఏ జి పి వైనలా వినోద్ కుమార్, సిద్దు నాయక్, నునవత్ రమేష్, అనిల్ నాయక్, గొనె పృథ్వీ రాజు రేడ్డి, శ్రీనివాస్, సతీష్, శివ, మంతపురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పంచవర్ష ప్రణాళికల ద్వారా నవ భారతానికి పునాదులు వేసింది నెహ్రూ..

» టి-పిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 14**



హన్మకొండ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి టి-పిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. భారత దేశంలో నవ భారతానికి పునాదులు వేసి ఈనాడు ప్రపంచ దేశాల్లో గొప్ప ప్రజాస్వామిక దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలబడిందంటే అది నెహ్రూ వల్లనే సాధ్యం అయింది. నెహ్రూ ముందు చూపుతో ప్రజలందరికి వైజ్ఞానిక దృక్పతంతో ఏర్పాటు చేయడం వల్లనే భారత దేశం ఈ స్థాయికి రావడం జరిగింది. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలను పటిష్టం చేసారని, భూ పంపిణి విధానాన్ని అమలు చేసారు. దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు, నీటి పారుదల లకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించిన నెహ్రూ చేసిన కృషిని మరువలేము. భారత దేశానికి నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా నిలబడింది. నెహ్రూ కుటుంబం తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితమిచ్చారు. అయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, ఎస్.సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మార్క విజయ్ కుమార్ గౌడ్, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థి సంఘాల పై ఆరోపణలు చేయడం సరికాదు

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేశ్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**

విద్యార్థి సంఘాలపై ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాల తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గు చేటని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేశ్ మండి పడ్డారు. ఇటీవలే పిడి ఎస్ యూ నాయకుల పై స్మైల్ డిజి స్కూల్ శ్రీనివాస్ ఇష్టను సారంగా తిడుతూ దాడి చేయడం సరికాదని, ఈ దాడిని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని మంద నరేష్ తెలిపారు. పి డి ఎస్ యూ నాయకులపై దాడి చేయడాన్ని కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర ఏబిఎస్ఎఫ్ పక్షాన నిరసన తెలపడం జరిగింది. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ.. విద్యార్థి సంఘ నాయకుల పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యా పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని




ఆరోపించారు. అలాంటి ప్రైవేట్ యాజమాన్యాల పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంద నరేశ్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు నిరంతరం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తుంటే ప్రైవేట్ యాజమాన్యాలు మాత్రం విచ్చలవిడిగా బ్రాంచి లు ఓపెన్ చేసుకొని ఇష్ట రాజ్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని చదువులు సైతం పక్కన పెట్టి ఉద్యోగాలను విలువైన సమయాన్ని కోల్పోయి విద్యార్థులకోసం పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద ప్రైవేట్ యాజమాన్యాలు తప్పుడు ఆరోపణలు చేస్తూ దాడి చేయడం దారుణమని మంద నరేశ్ అన్నారు. ఇక నుండి అక్రమంగా విద్యార్థుల నుండి ఫీజులను దోచుకుంటున్న ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థ పై పోరాటాలు కొనసాగుతాయని ప్రైవేట్ యాజమాన్యాలకు తొత్తులుగా రాజకీయ నాయకులు ఉండవద్దని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి ప్రైవేట్ యాజమాన్యాల మీది చర్యలు తీసుకోని ప్రైవేట్ విద్యాసంస్థను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ కెయూ నాయకులు శ్రీకాంత్ భరత్ ఈశ్వర్ శ్రీనివాస్ వెంకటేష్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజు ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా 99వ డివిజన్ వెంగళరావు నగర్ పరిధిలోని జవహర్ నగర్ బస్తీ 210, 211, 212, 213, 214, 215, 216 బూత్‌లలో గతం కంటే ఎక్కువ





మెజారిటీ సాధించడంతో పాటు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన సందర్భంగా, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం శ్రీ బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ , కోమటిరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి, వివేక్ సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావాల్సిన అన్ని సానుకూల మార్గదర్శకాలను అందుకోవాలి

» జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 14**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను, నిర్దేశించుకుని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావాల్సిన అన్ని సానుకూల మార్గదర్శకాలను అందిపుచ్చుకోవాలని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా ఆటో నగర్ లోని బాలుర పరిశీలక గృహం లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా




చిన్నారులతో కేక్ కట్ చేపించి, అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలిసీ, తెలియని వయసులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా, చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడుకున్న జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. మంచి మిత్రులతో సహవాసం చేయాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలురకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత ను అడిగి తెలుసుకున్నారు. బాలలకు ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి విద్య, మరియు సురక్షితమైన వాతావరణం అందించే బాధ్యత నిర్వాహకులు తీసుకోవాలని కోరారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హోమ్ సూపరింటెండెంట్ రమణమూర్తి, జువైనల్ బోర్డు మెంబర్లు యం.సుభాష్, డా.గోపికా రాణి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులకు గట్టి హెచ్చరిక ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

**తెలుగు వెలుగు శ్రీనగర్,నవంబర్14 :**

ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమాధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత పక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 15 2025

# ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం.




**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 14**

ప్రపంచ డయాబెటిస్ అవగాహన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి ఆధ్వర్యంలో నవంబర్ 14న ప్రత్యేక డయాబెటిస్ అవగాహన కార్యక్రమం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని అస్ట్రా కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. నవంబర్ 2 నుండి 15 వరకు ప్రతిరోజూ డయాబెటిస్ నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణ, ప్రత్యేక యోగా ఆసనాలపై దినసరి యోగా క్లాసులు నిర్వహించబడుతూ, ప్రతిరోజు సుమారు 150 మంది శాఖ సిబ్బంది , పౌరులు పాల్గొని ప్రయోజనం పొందుతున్నారు.ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం రోజు ప్రత్యేక కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ వెంకటరమణ , డీసీపీ భీమ్ రావు హాజరై యోగాసనాల్లో పాల్గొని అందరినీ ప్రేరేపించారు. ఈ కార్యక్రమం కమిషనరేట్ కార్యాలయం సహకారంతో, పోలీస్ కమిషనర్ గౌస్ అలం అనుమతి, మద్దతుతో విజయవంతంగా నిర్వహించబడింది. హాల్ అందజేసినందుకు శాఖకు లయన్స్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

యోగ గురువులు ముత్యాల రమేష్ ,మర్రి రాజేందర్ ప్రతిరోజూ నిబద్ధతతో యోగా తరగతులను నిర్వహిస్తున్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎస్. కొదండ రామ్ కార్యక్రమాన్ని సందర్శించి యోగా తరగతులను అభినందించి, ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రారంభకర్తలు లయన్ వి. రాధాకృష్ణ రెడ్డి , లయన్ ఈ. రమేష్ లకు గవర్నర్ అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో నిపుణులు డయాబెటిస్‌పై ప్రాముఖ్యమైన అంశాలను వివరించారు.ప్రతిరోజూ పాల్గొనేవారికి వజ్రాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తానాసనం, అర్ధమత్స్యేంద్రాసనం, శవాసనం, సూర్యనమస్కార భాగాలు వంటి డయాబెటిస్ నియంత్రణకు ఉపయోగకరమైన ఆసనాలను ప్రాక్టీస్ చేయడం జరిగింది.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 39 వారాలుగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 14**

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవా లయంలో గత 39 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం. తేది:14-11-2025 శుక్రవారం రోజున రాయణవేణి అనిల్ జన్మదినం పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు రాయణవేణి తిరుపతమ్మ -రాజమల్లు దంపతులు అక్కయ్య నేదురు సంధ్య,తమ్ముడు రాయణవేణి రాజు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ & అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు,గోనెల అఖిల్,గోనెల మొండయ్య,గోనెల సాయిచరణ్,కర్రె స్వామి,రాయణవేణి చిన్న అనిల్,ధరిపెల్లి మురళి,బండారి సందిప్,రాయణవేణి కుమార్, మంజుల,మౌనిక,నిమ్మల జ్యోతి,రాయణవేణి సతీష్,దూలం రవి,దూలం కనుకయ్య,మరియు భగవత్ బంధువులు,భక్తులు పాల్గొన్నారు.





# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 14**

మెదక్ జిల్లా కేంద్రంలోని రన్ ఫర్ యూనిటీ లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కేంద్రంలో అధికారులు విద్యార్థులు పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీని పాదయాత్ర ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనడం జరిగింది. ఈ ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ అక్టోబర్ 31 నుండి దేశ వ్యాప్తంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినని పురస్కరించుకొని భారత ప్రభుత్వం పిల్లలందని రేపు మీలో నుంచే భావిభారత పౌరులు గొప్ప గొప్ప వాలుగా ఎదగాలని మీలో దేశ భక్తిని చాటాలని ఒక ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇంతటి అన్యోన్యత








కార్యక్రమానికి సహకరించిన చిన్నారులందరికీ శిరసు వంచి నమసుమంజలిలు తెలియజేస్తున్నాం. మీ అందరికి కూడా కృతజ్ఞతలు తెలియజెస్తు ఈ జెండా ఈ గడ్డ మీద ఎగరడానికి అప్పుడు పాలిస్తున్న రాజు నిజాం నవాబ్ మెడలు వంచి ఆపరేషన్ పోలోను బీదర్ లో మొదలుపెట్టి రెండు రోజులలో హైద్రాబాద్ సంస్థని మన దేశంలో కలిపి ఈ జెండాను ఈ గడ్డ మీద ఎగరేసినట్వంటి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందుకని ఆయనను మన ఒకసారి గుర్తుతెచ్చుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ ఈర్ల రంజిత్ సంఘసాని సురేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు సుభాస్ గౌడ్ గారు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ జనగామ ప్రబారి నందా రెడ్డి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు అశోక్ సాదుల సోషల్ మీడియా కన్వీనర్ సంగీత జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీహార్-బిజెపి దే బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అధికారం దక్కించుకోవడాన్ని హర్షిస్తూ

- ఇల్లందకుంట లో గెలుపు సంబరాలు
- టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి నేతలు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 14**

బీహార్ ఎన్నికలలో బిజెపి కూటమి విజయదుంబిక మోగించిన సందర్భంగా ఇల్లందకుంట మండలం గరుడ చౌరస్తా లో బీజేపీ మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికలు ఎన్నికల ఫలితాలు వేలువడడం జరిగింది ఈ ఎన్నికలలో 243 స్థానాలకు గాను నరేంద్ర మోడీ నాయకత్వం లో ఎన్ డి ఏ కూటమి



206 స్థానాలను బీహార్ ప్రజలు నరేంద్ర మోడీ కి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది, ఇలాగే రాబోయే రోజుల్లో తెలంగాణా లో జరిగే స్థానిక ఎన్నికల్లో కూడా బీజేపీ ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి,జిల్లా



కౌన్సిల్ మెంబెర్ గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్ జీ, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి, మురహరి గోపాల్,జోడు సంపత్, గురుకుంట్ల సంజీవ్, వడ్లకొండ జలపతి, శ్రీరాముల రమేష్,ఇంగ్లే రమేష్,చదువు సాయిరెడ్డి, గుర్రాల సధాకర్ రెడ్డి,సప్పి పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో ప్రజాతీర్పును గౌరవిస్తాం

### - కర్నాటక సిఎం సిద్ధరామయ్య

**తెలుగు వెలుగు బెంగళూరు,నవంబర్14**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. అధికార ఎన్డీయే అక్కడ ఏకంగా 200 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. అంటే మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. కానీ ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 43 స్థానాల్లో మాత్రమే లీడ్ దక్కించుకుంది. ఈ నేపథ్యంలో బీహార్ ఎన్నికల ఫలితాల సరళిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం సీఎం సిద్ధరామయ్య తిరిగి వెళ్తుండగా మీడియా పలుకరించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిని గుర్తుచేసింది. దాంతో ప్రజా తీర్పును తాము గౌరవిస్తామని చెప్పారు. అనంతరం నెహ్రూ గురించి ఆయన మాట్లాడారు. దేశం కోసం నెహ్రూ ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను రూపొందించి దేశాభివృద్ధి కోసం కృషిచేశారని సిద్ధరామయ్య చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలోనూ నెహ్రూ చేసిన కృషిని మరువలేమని అన్నారు.

# శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం.






**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 14**

కరీంనగర్ లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా వివిధ వేషధారణలో వచ్చి చూపర్లను ఆకట్టుకున్నారు. పాఠశాలలోని విద్యార్థినిలు భరతనాట్యంతో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జీవిత వృత్తాంతాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ చేసిన సేవలు గురించి, వారి హయాంలో కట్టిన ప్రాజెక్టుల గురించి , ఎందుకు బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము దాని ప్రాముఖ్యత గురించి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. నెహ్రూ జీవితంపై వ్యాసరచన పోటీలు , నెహ్రు పై చిత్రలేఖనం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# సాయి ఆశ్రమంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 14**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో నవంబర్ 14 సందర్భాన్ని పురస్కరించుకొని దివ్యంగ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. డైరెక్టర్గా సూత్రపు నారాయణమూర్తి, ప్రిన్సిపల్ గా ఎం అంజలి, స్పెషల్ టీచర్స్ గా ఎస్ క్రాంత్ కుమార్, మహమ్మద్ రెహనా, డి నీరజ్ కుమార్, ఎం దీక్షిత డి రాజ్ కుమార్ ఏ రాజేష్ , అటెండర్ గా ఎండి హుస్సేన్ వ్యవహరించారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలలో బాలల దినోత్సవ కార్యక్రమం





**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 14:**

జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవంను గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. తర్వాత వారు చేతుల మీదుగా కేక్ ను కట్ చేసి విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, చిన్న పిల్లలకు ఫ్యాషన్ షో సంబంధిత కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు అందరూ కూడా ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రతీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, మంచి సమాజం నిర్మించాలి అంటే నేటి బాలలతోనే సాధ్యం అవుతుందని తెలివారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

## బీహార్‌లో 60లక్షల ఓట్లు తొలగించారు

బీహార్ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి గెలుపొందేందుకు ఎస్‌ఐఆర్ ఓ కొత్త ఆయుధమని కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్ వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఎస్‌ఐఆర్ పక్రియ చేపట్టింది. ఈ పక్రియలో ఎన్నికల సంఘం 60 లక్షల మంది ఓటర్లను తొలగించింది. మొత్తం ఓటర్లలో 10 శాతం ఓటర్లను తొలగించారు. ఇందులో ఎక్కువమంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఓటర్లే. ఎన్నికలకు ముందే ఎస్‌ఐఆర్ అనేది ఓటు చోరీ మాధ్యమంగా మారింది. కేవలం ఎస్‌ఐఆర్ వల్లే ఈ ఎన్నికల్లో జెడియు, బిజెపిలు గెలుస్తున్నాయి.

# సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

» కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలి
» సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి





**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 14**

వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలని, సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించింది. అనంతరం

వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు చచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతుకి పడిపోయిందన్నారు. అరకోరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు, జమ్మికుంటలో నాలుగు సిసిఐ జిన్నింగ్ మిల్లులవద్ద కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి ఇరవై రోజుల దాటినా 300 క్వింటాళ్ల లోపు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో ప్రతి రోజు 8 నుంచి పన్నెండు వేల క్వింటాళ్ల పత్తి ప్రైవేటు ట్రెడర్స్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకువచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారన్నారు. కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. తేమశాతం నిబంధనలు , ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన తొలగించి గతంలో లాగా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు.

వ్యవసాయ మార్కెట్ల ఆవరణం లో సిసిఐ పత్తి కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ప్రభుత్వ , ప్రైవేటు ట్రెండింగ్ ఒకే చోట అందుబాటులో ఉంటుంది అని అన్నారు, జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు ఉండటం వల్ల అక్కడ కొనుగోలు చేయని పత్తి తిరిగి వ్యవసాయ మార్కెట్ కి తీసుకొని వెళ్ళి విక్రయం చేయాలంటే ఆర్థిక నష్టం తోపాటు అనేక వ్యయప్రయాసలకి గురివుతున్నారన్నారు.

కరీంనగర్ జిల్లాకు ఆనుకొని ఉన్న పరిసర గ్రామ ప్రాంతాల రైతులకు మిల్లులు అందుబాటులో లేకపోవడంతో జిల్లాలోని సీసీఐ మిల్లులకు తీసుకొస్తే వేరే జిల్లాకు సంబంధించిన పత్తిని ఇక్కడ కొనుగోలు చేయకపోవడంతో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారని ఈ నిబంధనలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవకతవకులు జరగకుండా నిరంతరం జిల్లా యంత్రాంగం నిఘా ఉంచాలన్నారు. మిల్లులో ట్రేడర్స్ పత్తిని దిగుమతి చేస్తే క్వింటాల్కు 25 రూపాయలు హమాలి చార్జీ రైతు దగ్గర వసూలు చేయడం శోచనీయమన్నారు.

వివిధ మార్కెట్ల ధరలను రైతులు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు మార్కెట్లో డిస్ప్లే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పండించిన రైతులను ప్రైవేట్ ట్రేడర్స్ దోచుకు తింటున్నారన్నారు.

ప్రతి బండికి 30 నుండి 50 కిలోలు తారం కట్ చేస్తున్నారని, వెంటనే ఆపే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న కి, మార్కెట్ సెక్రటరీ రాజా, కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

పత్తి రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇద్దరు బిజెపి మంత్రులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పత్తి రైతులపై పెట్టిన ఆంక్షలు, సడలించే విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పత్తి రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందన్నారు. పత్తి రైతుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్య ఉద్యమ పోరాటాలే మార్గం అన్నారు. రైతాంగానికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటీ కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, దండిగారి సతీష్, వీణవంక మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, రైతు సంఘం నాయకులు, బాసిర సంపత్ రావు, కాగిత లింగారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు, సిరికొండ పోచయ్య, కుమార్,తదితరులు పాల్గొన్నారు

# జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు.



-రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు స్వాగతించారు.
-మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు.



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల మెజార్టీతో గెలుపొందడం పట్ల శుక్రవారం జోగుపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి పైన కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఇది రేవంతన్న పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన సరైన తీరు అని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాని, మాజీ కౌన్సిలర్ దుర్గేష్, మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, సత్యం, పిట్ల లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుమ్ యాదయ్య, డాకూరి శ్రీనివాస్, చింతకుంట శివ, గుర్రపు కృష్ణ, కోషికే రాజశేఖర్, బేగారి అనిల్, ఆకుల నందు, కుమ్మరి భాస్కర్, మైనార్టీ నాయకులు గోహెర్ అలీ గోహేర్ అలీ, అబ్బాస్ అలీ, జిషాన్, చోటు ఖాన్, అడ్డు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవం
- విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేసిన అంబేద్కర్ సంఘం యువజన నాయకులు తాలూకా లక్ష్మణ్.



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
నేటి బాలలే రేపటి పౌరులునీ అంబేద్కర్ సంఘం నాయకుడు తాలుక లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఆయన అందోల్ పట్టణ పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంబేద్కర్ సంఘం యువజన నాయకుడు తాలూకా లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాలుక లక్ష్మణ్ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 6వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో అన్నీ సౌకర్యాలు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి అటు వైపు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తాలుక లక్ష్మణ్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంగం యువజన నాయకుడు తాలుక లక్ష్మణ్ , ప్రధానోపాధ్యాయులు దేవిదాస్ , కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యశోద లో ప్రోస్టేట్ గ్రంధి వాపునకు ఆధునిక చికిత్స.

**– యశోద హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే**




**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14.**
పురుషుల్లో వయస్సు పెరిగేకొద్దీ ప్రోస్టేట్ గ్రంధి పెరగడం ఒక సాధారణ సమస్యగా మారిందనీ,ప్రోస్టేట్ గ్రంధి సమస్యలపై సోమాజిగూడ యశోద ఆసుపత్రి ప్రముఖ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ అమన్ చంద్ర దేశ్ పాండే మాట్లాడారు. నగరంలోని యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,ఈ పరిస్థితిని వైద్యపరంగా బెనైన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లేసియా (బి పి ఎచ్) అని పిలుస్తారని తెలిపారు. ఇది క్యాన్సర్ కాకపోయినా, మూత్రం రావడంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. ప్రోస్టేట్ ఎందుకు పెరుగుతుంది అంటే వయస్సుతో హార్మోన్ మార్పుల కారణంగా, ముఖ్యంగా డైహైడ్రో టెస్టోస్టెరాన్ ప్రభావంతో ప్రోస్టేట్ కణాలు పెరుగుతాయని, ఇది సహజ ప్రక్రియ అయినప్పటికీ కొందరికి అధికంగా పెరిగి సమస్యలు కలిగిస్తుందని వివరించారు.

మూత్ర ప్రవాహం నెమ్మదిగా రావడం, ఆగి ఆగి రావడం, పూర్తిగా వెళ్ళలేదనే భావన, రాత్రిళ్లు పలుమార్లు మూత్రం కావడం, అకస్మాత్తుగా మూత్రం రావడం, ఆపుకోలేక పోవడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.

ప్రారంభ దశల్లో మందులు ఉపయోగించి ఉపశమనం పొందవచ్చని,

మందులు పని చేయని రోగులకు ఆధునిక చికిత్సలు అవసరం అవుతాయని

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టి యు ఆర్ పి పద్ధతిలో ఎలక్ట్రిక్ కరెంట్‌తో అదనపు ప్రోస్టేట్ కణజాలాన్ని తొలగించడం, లేజర్ ట్రీట్మెంట్ ద్వారా తొలిగించడం జరుగుతుందనీ ,దీని వల్ల దుష్ప్రభావాలు ఉండవచ్చని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆధునిక రెజుమ్ స్టీమ్ పద్ధతి లో ప్రోస్టేట్‌లోకి ఆవిరిని పంపి అదనపు కణజాలాన్ని కరిగిస్తారనీ, మరొక పద్ధతి యూరోలిఫ్ట్ దీనిలో ప్రోస్టేట్ గోడలను చిన్న మెటల్ క్లిప్స్‌తో లాగడం ద్వారా మూత్రం వెళ్లే దారిని తెరుస్తారని, దీనిద్వారా తక్షణ ఫలితం ఉంటుందని తెలిపారు. ఇవి అత్యుత్తమ ఫలితాలు ఇస్తున్న ఆధునిక పద్ధతులు అని దీనివల్ల

రక్తస్రావం చాలా తక్కువ ,త్వరితగతిన కోలుకుంటారని, అదే రోజు డిశ్చార్జ్ కావచ్చని తెలిపారు. ఈ సమావేశం లో యశోద ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి ఎన్టీపీసీ మరింత తోడ్పాటు

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), నవంబర్ 14:**
దేశ అభివృద్ధికి రామగుండం ఎన్టిపిసి విద్యుత్ సంస్థ ఎంతో తోడ్పాటునిస్తుందని ఈడి చందన్ కుమార్ సామంత తెలిపారు. ఎన్టిపిసి పరిపాలన భవనంలో రామగుండం సంస్థ 48వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఈడీ చందన్ కుమార్ సామంత ఎన్టిపిసి జెండాను ఎగురవేసిన అనంతరం ఎన్టీపీసీ గీత్ ఆలపించారు. యూనియన్ ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఐక్యత, క్రమశిక్షణ, సంస్థాగత నైపుణ్యాన్ని హైలైట్ చేస్తూ ప్రసంగించారు. సైబర్ సెక్యూరిటీ క్విజ్ విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. సామర్థ్య నిర్మాణానికి, వారి కృషికి రాష్ట్రీయ కర్మయోగి జనసేవా లార్జ్ స్కేల్ శిక్షణా కార్యక్రమం







యొక్క లీడ్, మాస్టర్ ట్రైనర్లను ఈ సందర్భంగా సత్కరించారు. ఈడీ మాట్లాడుతూ.. రామగుండం ఎన్టీపీసీ ఉద్యోగుల నిరంతర ప్రక్రియను ప్రశంసించారు. సంస్థ యొక్క సేవ, క్రమశిక్షణ, శ్రేష్ఠత యొక్క విలువలను కొనసాగించాలని వివరించారు. సంక్షేమ కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. పర్యావరణ రక్షణకు సౌర విద్యుత్తు విస్తరణకు చేపడుతున్న అంశాలను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సామంత, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ శాస్త్రి, జీఎంలు అగర్వాల్, ముకుల్ రాయ్, అభిజిత్ దత్తు, అదనపు జీఎం బిజొయ్ కుమార్ సిగ్దార్, ఉద్యోగ గుర్తింపు, అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

- జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 14**







మెదక్ జిల్లా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎంపీ రఘునందన్ రావు లు హాజరయ్యారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ, ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవం జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని, ఎస్.ఆర్ రంగనాథన్ భారతదేశంలోని గ్రంథాలయాలకు వారు చేసిన కృషిని గ్రంథపాఠకులకు వివరించారు. మెదక్ జిల్లాలో అన్ని గ్రంథాలయాల్లో కలిపి లక్షా 50 వేల పుస్తకాలున్నాయని, మెదక్ లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 25 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో నెలకు 45 వేల మంది గ్రంథాలయాల్లో పుస్తకాలు చదువుతున్నట్టు వివరించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా బాల దినోత్సవం.



-ఎస్ ఓ నాగరాణి.



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
అందోల్ నియోజకవర్గం చౌటకూర్ మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఓ నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు ఎదగాలని ఇటు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందం మంచి పేరు తేవాలని ఎస్ఓ నాగరాణి అన్నారు. విద్యార్థులు ఆటపాటలతో , డ్యాన్సులతో సందడి చేశారు .కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, విజయ, శ్రీవాణి, ప్రియాంక, మరియు జెల్ల అశ్వినీ, బాలమణి, మంజుల, నీరుప, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ అనేది నేరం పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవు

- ర్యాగింగ్ భూతం నుండి విద్యార్థుల భద్రతకి అత్యంత ప్రాధాన్యత
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 14:**
మెడికల్ కళాశాల లో ర్యాగింగ్ అనే ఆలోచన విద్యార్థులలో లేకుండా పూర్తిగా నిరోధించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని లోని సింగరేణి మెడికల్ కళాశాలలో పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య సాన్నిహిత్యం, ఒకరిపై ఒకరు గౌరవం, ర్యాగింగ్ వల్ల తీసుకొనే చట్టపరమైన చర్యలు, శిక్షలు, ర్యాగింగ్ కి పాల్పడడం వలన కలిగే వ్యక్తిగత హానికర పరిణామాల గురించి, బాధితులకు అందుబాటులో ఉన్న పోలీస్ హెల్ప్‌లైన్ సేవల గురించి అవగాహన కల్పించారు. గోదావరిఖని ఎసీపీ రమేష్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్లకు సహాయం చేయాలి, మార్గనిర్దేశనం ఇవ్వాలి, ప్రోత్సహించాలి, బాధ పెట్టరాదు.క్రమశిక్షణ, మంచి సత్సంబంధాలు, పరస్పర గౌరవం, ఎలాంటి భయలు లేకుండా, సురక్షితమైన వాతావరణంలో అందరూ కలిసి ఉండాలని ఎసీపీ రమేష్ తెలిపారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ ర్యాగింగ్ కి పాల్పడడం అనేది ఏ రూపంలోనైనా నేరం. ర్యాగింగ్ కి పాల్పడితే కేసులు నమోదు చేసి, జైలుశిక్ష, కళాశాల నుండి సస్పెన్షన్/తొలగింపు వరకూ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ అన్నారు. మీ తల్లితండ్రులు మీపై పెట్టుకొన్న ఆశలు, కన్నా కలలు, మీరు ఎంచుకొన్న లక్ష్యాలు అర్ధతరంగా ముగిసిపోయి మీ భవిష్యత్తు నాశనం అవుతుంది అని తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే ఆత్మస్థైర్యం కోల్పోవడం, తరగతులకు రావడానికి భయపడడం, మానసికంగా కృంగిపోయి బాధపడకుండా ధైర్యంగా ఎటువంటి భయం లేకుండా వెంటనే పోలీసులకు/యాంటీ ర్యాగింగ్ కమిటీకి సమాచారం ఇవ్వాలి అని సూచించారు. దేవుని ప్రార్థిస్తే వరాలు ఇస్తాడో లేడో కానీ, వైద్యో నారాయణ హరి అంటే వైద్యులు నారాయణునితో (దేవునితో) సమానమని అర్థం. ఈ సూక్తి వైద్య వృత్తి గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను, మరియు వైద్యులు మానవ జీవితాన్ని రక్షించే దైవంతో సమానమని అందరి నమ్మకం కాబట్టి ఏలాంటి డ్రగ్స్ లకు అలవాటు పడడం కానీ, ర్యాగింగ్ పేరుతో ఇతరులని మానసికంగా బాధ పెట్టడం కానీ, ఇతరులు ఇబ్బంది పడేలాగా చేయడం గానీ, గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఏలాంటి ప్రమాదం పొంచి ఉన్నదనేది మీకు బాగా తెలుసు, అలాంటి వాటికి ఎవరైనా మీ తోటి వారు ఆకర్షితులు కాకుండా బంగారు భవిష్యత్తుకు బాటలకు వేసుకొవాలి అని తెలిపారు. క్యాంపస్ మొత్తం సీసీ కెమెరాలతో నిఘా ఉందని, క్యాంపస్ చుట్టూ పోలీస్ ప్యాట్రోలింగ్, ప్రత్యేక నిఘా కొనసాగుతుంది అని పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థుల భద్రత అత్యంత ప్రాధాన్యత అని ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసు%-%కళాశాల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు డ్రగ్స్ దుర్వినియోగం, ముఖ్యంగా గంజాయి వినియోగం వల్ల కలిగే సమస్యలు, చట్టపరమైన శిక్షలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గంజాయి వినియోగం, నిల్వ, రవాణా, విక్రయం కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ నేరాల పెరుగుతున్న నేపథ్యంలో అకౌంట్ హ్యాకింగ్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింక్స్, ఫిషింగ్ వంటి ఘటనలపై జాగ్రత్తలు పాటించాలి అని, అనుమానాస్పద వెబ్‌సైట్లు, లింకులు, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెస్సేజ్ క్లిక్ చేయకూడదని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930 సైబర్ హెల్ప్‌లైన్ ను సంప్రదించవచ్చని సూచించారు .విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి, డ్రగ్స్, సైబర్ ప్రమాదాల నుంచి దూరంగా ఉండాలని, సమాజంలో అవగాహన పెంచడంలో భాగస్వాములు కావాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి నాగేంద్ర గౌడ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, సునీత, ఎన్. జి ఓ, ఎస్సై అనూష, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఇన్చార్జి ఎస్ ఐ లావణ్య, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు.

# సైలెంట్ కిల్లర్ డయాబెటిస్...

- అన్ని రకాల వ్యాధులకు మూలంగా షుగర్
- జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం
- కరీంనగర్ మెడికవర్ వైద్యుల వెల్లడి




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 14:**
డయాబెటిస్ మిగతా వ్యాధులలాగా కాకుండా ఇది సైలెంట్ కిల్లర్ గా తయారవుతుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి అన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డయాబెటిస్ రావడానికి కేవలం మన నిర్లక్ష్యమే కారణమన్నారు. మనిషి ప్రతిరోజు తినడంపై ఉన్న శ్రద్ధను వ్యాయామం చేయడంపై పెట్టడం లేదని తెలిపారు. దీని కారణంగానే 100 ఏళ్ల ఆయుష్షు 60 ఏళ్లకు తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే చాల ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా గుండె, బ్రెయిన్ స్ట్రోక్‌లకు, కిడ్నీ వ్యాధులకు డయాబెటిసే మూలంగా మారిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే ప్రతి 3-4 నెలలకోసారి డయాబెటిస్ చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మదుమేహం బారత్‌లో అత్యంత ప్రమాదకంగా మారిందని, ప్రతి ఆరుగురిలో ఒకరికి డయాబెటిస్ ఉంటుందన్నారు. వీరితో పాటు ప్రీ డయాబెటిస్ బాధితులు కూడా ఉన్నారని తెలిపారు. ఇటీవల ప్రజల్లో డయాబెటిస్ పై అవగాహన పెరిగిందని.. దానికి రెండింతలు అపోహలు కూడా పెరిగాయన్నారు. తినడం దగ్గర నుంచి ట్రీట్‌మెంట్ వరకు చాలా మందికి అనుమానాలు ఉన్నప్పటికీ నివృత్తి చేసుకోవడం లేదన్నారు. ప్రీ డయాబెటిస్ ఉన్న వారికి వారి ఆరోగ్యం వారి చేతిలోనే ఉంటుందని తెలిపారు. ఏది తిన్నా తక్కువగా తినాలి... కొద్ది కొద్దిగా ఎక్కువ సార్లు తినాలి... వారంలో ఐదు రోజులు వ్యాయామం తప్పని సరిగా చేయడం అలవాటుచేసుకోవాలన్నారు. 30-35 వయస్సు వచ్చాక తప్పనిసరిగా పరీక్షలు చేసుకోవాలనిసూచించారు. షుగర్ నియంత్రణలో లేకపోతే గుండె జబ్బులు, కిడ్నీల వైఫల్యం, చూపు తగ్గడం, నరాల బలహీనత వంటి అనే సమస్యలు తలెత్తుతాయన్నారు. ఒక్కోసారి షుగర్ వల్ల పేషెంట్ కోమాలోకి కూడా వెళ్లే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఒక సారి కిడ్నీ పాడైతే జీవితాంతం డయాలసిస్‌కు వెళ్లాల్సివస్తుందని వెల్లడించారు. ఇక కొంత మందికి పుట్టుకతోనే ఇన్సూలిన్ లోపం కారణంగా డయాబెటిస్ వస్తుందని తెలిపారు. డయాబెటిస్ బారినపడకుండా ఉండాలంటే ఒత్తిడిని తగ్గించుకొవడంతో పాటు జీవన శైలిలో మార్పులతోనే సాధ్యపడుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, రమేశ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలలో భాగంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్










**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 14**
మెదక్ జిల్లా కేంద్రంలోని రన్ ఫర్ యూనిటీ లో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కేంద్రంలో అధికారులు విద్యార్థులు పార్టీ నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీని పాదయాత్ర ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొనడం జరిగింది. ఈ ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ అక్టోబర్ 31 నుండి దేశ వ్యాప్తంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినని పురస్కరించుకొని భారత ప్రభుత్వం పిల్లలందని రేపు మీలో నుంచే భావిభారత పౌరులు గొప్ప గొప్ప వాలుగా ఎదగాలని మీలో దేశ భక్తిని చాటాలని ఒక ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇంతటి అన్యోన్యత కార్యక్రమానికి సహకరించిన చిన్నారులందరికీ శిరసు వంచి నమసుమంజలిలు తెలియజేస్తున్నాం. మీ అందరికి కూడా కృతజ్ఞతలు తెలియజెస్తు ఈ జెండా ఈ గడ్డ మీద ఎగరడానికి అప్పుడు పాలిస్తున్న రాజు నిజాం నవాబ్ మెడలు వంచి ఆపరేషన్ పోలోను బీదర్ లో మొదలుపెట్టి రెండు రోజులలో హైద్రాబాద్ సంస్థని మన దేశంలో కలిపి ఈ జెండాను ఈ గడ్డ మీద ఎగరేసినట్వంటి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందుకని ఆయనను మన ఒకసారి గుర్తుతెచ్చుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ ఈర్ల రంజిత్ సంఘసాని సురేష్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు సుభాస్ గౌడ్ గారు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ జనగామ ప్రబారి నందా రెడ్డి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు అశోక్ సాదుల సోషల్ మీడియా కన్వీనర్ సంగీత జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం: ఆర్కిడ్స్ హైస్కూల్‌లో తైక్వాండో బెల్ట్ ప్రదానోత్సవం





**తెలుగు వెలుగు దిన పత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**
నవంబర్ 14, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, బాలాజీ నగర్‌లోని ఆర్కిడ్స్ హైస్కూల్‌లో అద్భుతమైన తైక్వాండో బెల్ట్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ వేడుకను పాఠశాల కరస్పాండెంట్ మధు మరియు ప్రధానోపాధ్యాయులు (ప్రిన్సిపాల్) కవిత దగ్గరుండి పర్యవేక్షించారు. క్రమశిక్షణ మరియు ఆత్మరక్షణలో తైక్వాండో ప్రాముఖ్యతను తెలుపుతూ, క్రీడల్లో చురుగ్గా పాల్గొనే విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రణవీర్ అండ్ శ్రేయస్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్, కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపాల్ కవిత సంయుక్తంగా విద్యార్థులకు బెల్టులు అందజేశారు.

వివిధ బెల్టులు సాధించిన విద్యార్థులు

ఈ సందర్భంగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేశారు. ఎల్లో బెల్టులు సాధించిన వారిలో స్వరాజ్య ప్రియ, అలకనంద, హన్నా గ్రేస్, సోఫియా, మాన్వి, అభిలాష్, కార్తీక్, మరియు అనన్య(ఎల్లో వన్) ఉన్నారు. రెడ్ వన్ బెల్ట్‌ను కునాల్ ఆదిత్య సాధించాడు. పాఠశాల నిర్వహణ మరియు సిబ్బంది విద్యార్థులందరినీ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రోత్సహించారు. కరస్పాండెంట్ మధు మరియు ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని, తైక్వాండోలో వారి అంకితభావాన్ని చూసి గర్విస్తున్నామని తెలిపారు.

### కునాల్ ఆదిత్యకు త్వరలో బ్లాక్ బెల్ట్

రెడ్ వన్ బెల్ట్ సాధించిన విద్యార్థి కునాల్ ఆదిత్య తైక్వాండోలో అత్యున్నత శిఖరాలను చేరుకోనున్నాడు. మాస్టర్ రమేష్, కునాల్ ఆదిత్య యొక్క అంకితభావాన్ని, నైపుణ్యాన్ని కొనియాడుతూ, అతను రాబోయ్ మూడు నెలల్లోనే ప్రతిష్టాత్మకమైన బ్లాక్ బెల్ట్‌ను సాధిస్తాడని ప్రకటించారు. ఇది పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు

# అక్షర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు పాల్గొన్న కరస్పాండెంట్ ఉష రామాంజనేయులు




**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 14**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఉన్న అక్షర పాఠశాల లో శుక్రవారం నాడు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గీత అక్షర పాఠశాల కరస్పాండెంట్ ఉష రామాంజనేయులు ఆధ్వర్యంలో మనదేశ మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ అంబికా, ఇంచార్జ్ శశిధర్ పర్యవేక్షణలో బాలల దినోత్సవాన్ని అక్షర స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.బాలల దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ డే ను నిర్వహించారు.స్పోర్ట్స్ లో గెలుపొందిన విద్యార్థులు ముస్తాఫా తరగతి సెకండ్ (ఏ),గైనిబైటి దేవాన్ష్ గౌడ్ తరగతి సెకండ్ (ఏ),అక్షయ్ సాయి తరగతి సెకండ్ (బి) విద్యార్థులకు కరస్పాండెంట్ ఉష రామాంజనేయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలవి రేపటి పౌరులుగా దేశ భావితరాల భవిష్యత్తును మార్చే విధంగానే విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్నటువంటి చదువులలో ఘనతను చూపి దేశ భవిష్యత్తును కాపాడే విధంగానే వారిని పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయడంలో ఎంతో అవకాశత్వంతో కృషితో వారికి పాట అంశాలను బోధించి రానున్న రోజులలో వారు ఉన్నత చదువులకు ఎదగాలని ఉద్దేశంతోనే పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారికి విద్యా బోధన చేయడంలోనే ముందస్తుగా ఉండి వారికి ఎంతో క్రమశిక్షణగా ఆటపాటలతో అన్ని విధాలుగా వారి భవిష్యత్తుల కోసం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది

## ఓటమితో బిఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆరోపణ

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్14**
జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది. ఏడాది జూన్ 8వ తేదీన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ తీవ్ర అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ నియోజకవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నవంబర్ 11వ తేదీన ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ ఘన విజయం సాధించారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలో సైతం కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని వెల్లడించిన విషయం విదితమే. దీంతో ఓటమి చెందిన సునీత అధికార కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 15 2025

# డిఫెన్సివ్ డ్రైవింగ్ అనేది మన తారక మంత్రం కావాలి

### అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి

**హైదరాబాద్: నవంబర్ 14 తెలుగు వెలుగు**
రోడ్డు ప్రమాదల కారణంగా మరణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండడంతో డిఫెన్సివ్ డ్రైవింగ్ పట్ల అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి. సి. సజ్జనార్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తదితర పోలీసు అధికారుల సమక్షంలో డిజిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ప్రారంభిస్తున్న కార్యక్రమం అతి ముఖ్యమైనదని నాలుగు మాటలతో, పాటలతో ముగిసిపోయే విషయం కాదని స్పష్టం చేశారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ వాహనదారుల తారకమంత్రం కావాలని, దాదాపు ప్రతి కుటుంబం రోడ్డు ప్రమాదాల సంఘటనలు ఎదుర్కొంటుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం దాదాపు 800 హత్యలు జరిగితే దానికన్నా 10 రెట్లు మించి మరణాలు రోడ్డు ప్రమాదంలో జరుగుతున్నాయని, ప్రజలకు వీటిపై అవగాహన కల్పించేందుకు మొట్టమొదట హైదరాబాద్ పోలీస్ ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురవుతుంటారన్న విషయాన్ని మనం గుర్తించుకోవాలన్నారు. ప్రమాదాలను నివారించేందుకు, తప్పించుకోవటానికి డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులను తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు. డ్రైవింగ్ చేసేటప్పుడు పరిసరాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయటమే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' అని తెలియజేశారు. రోడ్డు నిబంధనలను




పాటించడమే కాకుండా కామన్ సెన్స్ తో కూడా డ్రైవింగ్ చేయటం వలన రోడ్ ప్రమాదాలను నివారించవచ్చని, ప్రాణాలను కూడ కాపాడుకోవచ్చు అని అన్నారు. కుటుంబ పెద్ద ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబ సభ్యులందరూ ఆధారాన్ని కోల్పోతారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదంలో పిల్లలు చనిపోతే వారి తల్లిదండ్రుల కడుపుకోత తీరనిదని, మనిషికి రెండో, మూడో ప్రాణాలు ఉండవని, ఉండే ఒక ప్రాణాన్ని అమూల్యమైనదిగా భావించి జాగ్రత్త వహించాలన్నారు. హెల్మెట్ మాత్రమే కాకుండా హెల్మెట్ బకల్ కూడా పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారే కాక వారి వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని పిల్లలు సైతం వారికి సరిపోయే హెల్మెట్లను పెట్టుకోవాలని డిజిపి అన్నారు. సీట్ బెల్ట్ ధరించి పరిసరాలను గమనిస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనంలో సీట్ బెల్ట్ ధరించకపోతే ఎయిర్ బ్యాగ్ ఓపెన్ అయ్యే అవకాశం లేదన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వి.సి సజ్జనార్ మాట్లాడుతూ... డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నిర్దేశించిన అవగాహన కార్యక్రమం రోడ్డు ప్రమాదాల్లో మరణించిన బాధితుల సంస్మరణ దినం సందర్భంగా భారీ స్థాయిలో ప్రారంభిస్తున్నామన్నారు. హైదరాబాదులో ప్రారంభిస్తున్న అవగాహన కార్యక్రమం డిజిపి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడతారన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నాలుగున్నర లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే దాదాపు లక్షల 70 వేల మంది మరణిస్తున్నారని , పలువురు గాయపడుతున్నారని వెల్లడించారు. హెల్మెట్ లేకుండా, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని త్వరలో హైదరాబాద్ పోలీస్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తప్పు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారే కాక ఇతరులకు కూడా నష్టం చేస్తారన్నారు. దేశవ్యాప్తంగా జీవన దానం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా అమలవుతుందని తద్వారా కొంతమంది జీవితాల నైనా కాపాడవచ్చునే అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి సహాయపడే వారిని గుడ్ సమారిటన్ పేరుతో సత్కరించనున్నామని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన సినిమా రంగానికి చెందిన వారికి, వైద్య రంగానికి చెందిన వారికి, ప్రజలకు పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన వారిని స్మరిస్తూ కార్యక్రమంలో రెండు నిమిషాలు పాటించాలని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ కోరారు.

బైక్ నడుపుతూ రోడ్డు ప్రమాదంలో తన కుమారుడు మృతి చెందాడని సినీ నటుడు బాబు మోహన్ తన ఆవేదన వ్యక్తం చేశారు.

తన సహచర నటుడు కోట శ్రీనివాస రావు కుమారుడు కూడా కూడా రోడ్డు ఆక్సిడెంట్ లో చనిపోయాడని, తాము ఇద్దరం ఎప్పుడూ కలిసినా ఆ విషయం మాట్లాడుకుని బాధ పడేవాళ్ళ మని విచారం వెలిబుచ్చారు. సినీ నటుడు శర్వానంద్ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల కోసమేనని ,అవి పోలీసుల కోసం కాదని ప్రజలందరూ వాటిని పాటించి బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై పాటలతో కూడిన దృశ్యాలను డిజిపి ఆవిష్కరించారు. ఐజిపిలు డాక్టర్ ఎం.రమేష్, రమేష్ నాయుడు, శ్రీనివాసులు , డిసిపిలు ఇతర పోలీసు అధికారులు ,సినీ నటుడు ఆది సాయికుమార్ , గాయకుడు నాగూర్ బాబు, గాయని మోహన భోగరాజు, దర్శకుడు బుచ్చిబాబులు, డాక్టర్ రాఘవ దత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనగా యాంకర్ సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వెలువడిన ప్రజల తీర్పు

**హైదరాబాద్ నవంబర్ 14 తెలుగు వెలుగు**
రాష్ట్ర ప్రభుత్వ పాలనా పట్ల ఉన్న నమ్మకానికి స్పష్టమైన ప్రతిబింబమని ఐటి %ం% పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,

ఎస్సీ%-%ఎస్టీ%-%దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన ఘన విశ్వాసమే ఈ ఫలితంలో ప్రతిధ్వనించినట్లు చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో ఆయనకు ఇద్దరు మంత్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువై, నిజాయితీ గల పరిపాలన పట్ల విశ్వాసం పెంచాయని మంత్రులు అభిప్రాయపడ్డారు.

అసత్యాలు, అపోహలు, దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసిన రాజకీయ శక్తులను జూబ్లీహిల్స్ ఓటర్లు తిప్పి కొట్టారని చెప్పారు.

ఇకనైనా అసత్యాల రాజకీయానికి ముగింపు పలికి, ప్రజల తీర్పును గౌరవించాలని సూచించారు.

ఉపఎన్నిక సమయంలో గత నెలరోజులుగా కొన్ని రాజకీయ నాయకులు, ముఖ్యంగా టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వర్గాలు, ప్రజల్లో గందరగోళం సృష్టించే అనేక ఎత్తుగడలుపన్నారనీ విమర్శించారు. ప్రభుత్వ పథకాలపై తప్పుడు కథనాలు సృష్టించి, భయాలు రేకెత్తించే ప్రయత్నం చేయడం, వాస్తవాలను వక్రీకరించే విధంగా తప్పుడు ఆరోపణలు సోషల్ మీడియా ద్వారా అబద్ధపు సర్వేలు విడుదల చేసి గందరగోళ వాతావరణం సృష్టించేందుకు కృషి చేశారన్నారు. అలాగే ఫేక్ పోస్టులతో దుష్ప్రచారం నడిపించడం%ొ% పత్రికల్లో ఉద్దేశపూర్వకంగా ప్రచురించిన ప్రతికూల కథనాలను , ఎత్తుగడలను జూబ్లీహిల్స్ ఓటర్లు స్పష్టంగా తిరస్కరించారని మంత్రులు అన్నారు.

ప్రజల్లో అపోహలు రేపడమే లక్ష్యంగా కొన్ని బృందాలు ఇంటింటికీ వెళ్లి చేసిన వక్రీకరణలు కూడా ఫలించలేదని, నిజాయితీ గల పాలన పట్ల ప్రజలు నిలకడైన విశ్వాసం చూపారని పేర్కొన్నారు.

సోమాజిగూడ డివిజన్ ఇన్‌ఛార్జిగా మరో మంత్రి శ్రీదర్ బాబు తో కలిపి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పనిచేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ఆ ప్రాంతంలో నమోదైన రికార్డు మెజారిటీ, కాంగ్రెస్‌పై ప్రజలు ఉంచిన నమ్మకానికి బలమైన నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, సమగ్రత...ఈ మూడు ప్రభుత్వ పనితీరుకు పునాది అని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించిన ప్రజాభిమత ధోరణి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మరింత బలంగా ప్రతిఫలించిందని భవిష్యత్తులోనూ ఇదే ధోరణి కొనసాగుతుందన్న ధీమాను వారు వ్యక్తం చేశారు.

# ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

### జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో కలిసి మాట్లాడిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ నవంబర్ 14 తెలుగు వెలుగు**
ప్రతి బూత్‌లో స్థానిక జూబ్లీహిల్స్ పార్టీ శ్రేణులు, నాయకులు కూడా కష్టపడ్డారు. వారందరికీ ధన్యవాదాలని వారు కూడా మా అభ్యర్థికి రాజకీయ అనుభవం లేకపోయినా, చాలా కష్టపడి ఎన్నికల్లో గెలుపు కోసం పోరాటం చేశార ని మాగంటి సునీత గారికి కూడా అభినందనలు చెప్తున్నాం.అని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు, ప్రజలకి పేరుపేరునా ధన్యవాదాల ని ఎన్నికల్లో పార్టీకి గణనీయమైన ఓటు శాతం నమోదు అయింద ని ప్రతి ఎన్నికల్లో గెలవాలని పోటీ చేస్తాము.గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ఎత్తిచూపడంలో...ఎన్నికల్లో మా పార్టీ నిజాయితీగా, చిత్తశుద్ధిగా పోరాడింద ని తెలిపారు ఎన్నికలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరూ చూశారు.ప్రతి సర్వేలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్ని సర్వే ఏజెన్సీలు చెప్పాయ ని ఈ ఎన్నిక కొత్త ఉత్సాహాన్ని, కొత్త బలాన్ని ఇచ్చింది.ఈ ఎన్నిక ద్వారా స్పష్టమైన ప్రత్యామ్నాయం భారత రాష్ట్ర సమితి అని ప్రజలు తీర్పునిచ్చార ని ఈ అంశాన్ని సానుకూల అంశంగా పార్టీ పరిగణిస్తున్నద ని అన్నారు 2014 నుంచి 2023 వరకు 7 ఉప ఎన్నికలు జరిగాయి. అన్ని ఉప ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లోనూ గెలవలేద ని గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కూడా ఒకటి, రెండు సీట్లకే పరిమితమైంద ని ఒక్క ఉప ఎన్నికల్లో గెలవకపోయినా, డిపాజిట్లు కోల్పోయినా అప్పటి ప్రతిపక్ష పార్టీ అధికారంలోకి వచ్చింద ని ప్రభుత్వ వైఫల్యాలను, ఆరు గ్యారెంటీల అమలును, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోయాము.కులము, మతము పేరుతో రాజకీయం చేయలేదు. ప్రజలకు అవసరమైన అంశాలను మాత్రమే ప్రచారంలో చర్చకు పెట్టాం అని అన్నారు ప్రభుత్వంలో ఉన్నవాళ్లు బూతులు మాట్లాడినా, ప్రచారం సందర్భంగా మేము హుందాగా ఉన్నాం 10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన పార్టీగా మేము చేసిన అభివృద్ధిని చూపించాము. 5300 కోట్ల అభివృద్ధిని నియోజకవర్గానికి చేశామని ప్రజల ముందుకు పెట్టాము. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఎగ్గొట్టిన ప్రతి ఒక్క అంశాన్ని




'బాకీ కార్డు' రూపంలో ప్రజల ముందుకు తీసుకుపోయాం అని అన్నారు ంహైడ్రా నుంచి మొదలుకొని, ఆటో అన్నల సమస్యల వరకు అనేక అంశాలను ప్రచారం సందర్భంగా ప్రజలకు తెలియజేసేలా ప్రచారం చేశాం. అని ఈ విధంగా మా ప్రభుత్వం మాట్లాడక తప్పని పరిస్థితి తీసుకు వచ్చాం.మా ఒత్తిడి కారణంగానే గ్యారెంటీల అమలుపైన ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చేసే స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చాం. అని చెప్పారు మంత్రివర్గంలో మైనారిటీలకు స్థానం లేదని, ఆటోలకు జరుగుతున్న అన్యాయం పైన మా పార్టీ గళమెత్తితే, ప్రభుత్వం ఒత్తిడికి లోనై వారికి స్థానం కల్పించాల్సి వచ్చింది.గెలవాల్సింది పార్టీలు కాదు, గెలవాల్సింది ప్రజలు అని నమ్మే పార్టీ మాది అని ఈ ఎన్నిక ఏ విధంగా జరిగిందో ప్రజల్లో, మీడియాలో చర్చ జరగవలసిన అవసరం ఉన్నది.ఎన్ని రకాలుగా అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడిందో నెల రోజుల ముందు చెప్పాం. స్వయంగా అభ్యర్థి తమ్ముడికి దొంగ ఓట్లు ఉండడం, దొంగ ఓటరు కార్డుల పంపిణీ, షెడ్యూల్ మొదలు పోలింగ్ రోజు వరకు జరిగిన అక్రమాల గురించి ఎన్నికల కమిషన్‌కు అనేక ఫిర్యాదులు చేశాం అని అన్నారు కానీ ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేశాం. ఎలక్షన్ కమిషన్ మరియు పోలీస్ పనితీరుపైనా చర్చ జరగాల ని ఈ విధంగా ఎన్నికలు జరిగిన తీరుపైన ప్రజాక్షేత్రంలో చర్చ జరగవలసిన అవసరం ఉన్నది.ఏదేమైనా ప్రజా తీర్పుని మేము గౌరవిస్తాం.అని తెలిపారు ఈ ఎన్నిక ఫలితం పైన కూడా ఆత్మ విమర్శ చేసుకుంటాం. అని ఈ ఎన్నికల్లో మరింత ఓటింగ్ జరిగి ఉండాల్సింద ని మాకు ఈ ఎన్నికల్లో మంచి ఓటింగ్ వచ్చిందని సింగిల్ డిజిట్‌లో ఉండి డిపాజిట్ బీజేపీ కోల్పోయింది. ఈ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయం ఫలించినట్టుగానే కనిపిస్తున్నది. ఆర్ఎస్ బ్రదర్స్ సమీకరణం బానే వర్కౌట్ అయినట్టు కనిపించింద ని పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీనే ప్రత్యామ్నాయం అని ప్రజలు నిరూపించారు.ఎన్నికల ఫలితం వలన నిరాశ చెందము. మా పనిని ప్రధాన ప్రతిపక్షంగా చేసుకుంటూ పోతూనే ఉంటాం అని చెప్పారు ప్రజలతోనే ఉంటాం. ప్రజల కోసమే ఉంటాము. ప్రజల్లోనే ఉంటాం. తిరిగి కెసిఆర్ గారిని ముఖ్యమంత్రి చేసుకునేదాకా పోరాటం చేస్తూనే ఉంటాం అని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ చేసిన లగచర్ల నుంచి మొదలుకొని అనేక అరాచకాలను, అక్రమాలను, అవినీతిని ఎండగడుతూనే ఉన్నాము. ఇదే విధంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా పనిచేసుకొని ముందుకు వెళ్దాం.సోషల్ మీడియా ద్వారా ఎక్కడికక్కడ రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలను, అవినీతిని ఎండబెడుతున్న ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కు, ప్రతి ఒక్క పార్టీ కార్యకర్తకు, పార్టీ నేతలు అందరికీ పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాం అని ఈ ఎన్నికతో నిరాశ చెందవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ జాతీయ స్థాయి కాంగ్రెస్ పార్టీ బీహార్‌లో ఉనికి కోల్పోయే పరిస్థితిలో ప్రజలు తీర్పునిచ్చారు.ఎన్నిక తర్వాత కూడా ప్రతి ఒక్కరూ ప్రభుత్వాన్ని ఎండగట్టే పనిలో నిమగ్నమై ముందుకు పోదాం అని అన్నారు పశ్చిమ బెంగాల్లో జరిగిన మాదిరి ఇక్కడ కూడా పార్టీ మారిన నేతలను డిస్క్వాలిఫై చేసి ఉప ఎన్నికలు వస్తాయి అని ఆశిస్తున్నాము.ఒక్క జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకే ఇన్ని అపసోపాలు పడిన కాంగ్రెస్ పార్టీ, 10 ఉప ఎన్నికలు వస్తే ఎలా ఎదుర్కొంటుందో చూస్తాం. అని స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే బలంగా కొట్లాడతాంఈ ఎన్నిక సందర్భంగా మా పార్టీ సీనియర్ నేత హరీష్ రావు గారు తండ్రి మరణం తర్వాత కూడా ఎప్పటికప్పుడు ఇంటి నుంచి ఎన్నికల కోసం పనిచేశార ని మా పార్టీ ఎమ్మెల్సీ రవీందర్ రావు గారి సోదరుడు చనిపోయిన తర్వాత కూడా ఒకే రోజులోనే పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు.దీపావళి లాంటి పండగను సైతం పక్కనపెట్టి పార్టీ విజయం కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క పార్టీ నేతకు, కార్యకర్తకు ధన్యవాదాలు.తెలిపారు

# గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి నవంబర్ 14 తెలుగు వెలుగు**
గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఏ లాస్య ప్రియ, ఏ మహిమ 9వ తరగతి మహారాష్ట్రలో ఈ నెల 7నుండి 9 వరకు జరిగిన జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలో ద్వితీయ స్థానం గెలుపొంది, తెలంగాణకు,పెద్దపెల్లి జిల్లాకు పేరు తెచ్చారు.. ఈ విషయం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారు విద్యార్థులను కృషిని, పట్టుదలని, అభినందించారు. ఈ అభినందనకు గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ గారు జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యార్థులు రాణించాలని, క్రీడల పట్ల ఆసక్తి నైపుణ్యాలు పెంపొందాలని, కలెక్టర్ గారి ప్రశంసపైన సంతోషాన్ని వ్యక్తం చేసి, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి గారు, ప్రిన్సిపాల్ విజయ్, కోచ్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం.. ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్ కు తెలియదు

### మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్ 14 తెలుగు వెలుగు**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలని గెలుపు కోసం సహకరించిన తెలంగాణ సమాజానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచినందున ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం.. ఓడితే కుంగిపోవడం కాంగ్రెస్ కు తెలియదని ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం.. అధికారంలో ఉంటే సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసని అందుకే ప్రజల్లో కాంగ్రెస్ పై ఇప్పటికీ ఆదరణ తగ్గలేదని ఈ ఎన్నికల్లో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారు.. పోలైన ఓట్లల్లో 51 శాతం ఓట్లు కాంగ్రెస్ కు, 38 శాతం బీఆరెస్ కు , 8 శాతం బీజేపీ ఓటు వేశారని మా రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా గమనించి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని నగరాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది మన పాత్రలను, వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నార ని తెలిపారు అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు విస్పష్టంగా తీర్పు ఇచ్చార ని ఇది బాధ్యత భావించి నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం అని మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, మూసీ పునరుజ్జీవం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, గోదావరి జలాల తరలింపు లాంటి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలతో ప్రభుత్వంపై బీఆరెస్ విషం చిమ్మిందని ఆరోపించారు ప్రధాన ప్రతిపక్షం అభివృద్ధికి సహకరించకపోగా ప్రతీ సందర్భంలో అవహేళన చేసే ప్రయత్నం చేసింది హైడ్రా, మూసీ విషయంలో ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశార ని అన్నారు కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోకుండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నార నివీలయినంత మేరకు కేంద్రంలో అడ్డు తగులుతున్నార ని ఈ ఎన్నికల్లో కిషన్ రెడ్డినే అభ్యర్థిగా మారి పనిచేస్తే 17 వేల ఓట్లు వచ్చాయి ఈ ఫలితాల తరువాతైనా కిషన్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకోవాలని సూచించారు ఇది భూకంపం వచ్చే ముందు వచ్చే అలర్ట్ లాంటిద ని ఇకనైనా వ్యవహారశైలి మార్చుకోకపోతే భూకంపం వచ్చి కాలగర్భంలో కలిసిపోతార ని ఈ ఫలితాలు విశ్లేషించుకుని తెలంగాణ అభివృద్ధికి సహకరించండ ని కిషన్ రెడ్డిసచివాలయానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నా అని కేంద్రం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులపై చర్చిద్దాం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులకు సంబంధించి సమీక్ష పెట్టి నివేదిక రూపంలో ఎంపీలకు ఇవ్వాలని ఉపముఖ్యమంత్రి గారికి సూచన చేస్తున్నా హరీష్ రావు, కేటీఆర్ ఇద్దరికీ ఈ వేదికగా సూచన చేస్తున్నారని హరీష్ మీ అసూయను తగ్గించుకోండ ని పేర్కొన్నారు కేటీఆర్%ొ% మీ అహంకారాన్ని తగ్గించుకోండ ని అధికారం ఎవరికీ శాశ్వతం కాదుప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చార ని 65 అసెంబ్లీ స్థానాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో మాకు ఖచ్చితమైన మెజారిటీ ఇచ్చారుజూబ్లీహిల్స్ లో 51 శాతం ఓట్లతో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించార ని చెప్పారు బీఆరెస్, బీజేపీ ఓట్లు కలిపినా అన్ని ఓట్లు రాలేద ని ప్రజలు మీ అసూయను, అహంకారాన్ని గమనిస్తున్నార ని మీ ఇద్దరి నాయకత్వాన్ని ఎలా ఆమోదిస్తారని మీరు భావిస్తున్నారు సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్లు ఉంది.. రెండేళ్లు అభివృద్ధికి సహకరించండ ని అన్నారు ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయండి.. సమస్యలు ఉంటే ప్రశ్నించండి, ధర్నాలు చేయండ ని మీ సోషల్ మీడియాలో మీరు చెప్పిందే రాస్తారు.. అదే నిజమని మీరు భ్రమల్లోకి వెళితే ఎలా? వ్యాపార దృక్పథంతో కొన్ని మీడియా సంస్థలు తప్పుడుసమాచారం వ్యాపింపజేస్తున్నారుకాంగ్రెస్ కు స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నా కొన్ని ఛానళ్లు బీఆరెస్ హవా మొదలైందని వార్తలు వేశాయిదయచేసి మీ విశ్వసనీయత కోల్పోకండి.. మాపై మీకు వ్యతిరేకత ఉంటే ఇంకో రకంగా చూపించండ ని అన్నారు ఈ ఫలితాలపై విశ్లేషణ చేయండి%ొ% అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరుగుతూ వస్తోంద ని 2023 ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు కాంగ్రెస్ కు వచ్చాయి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లు కాంగ్రెస్ కు ఇచ్చారని ఇప్పుడు 51 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చారు కాంగ్రెస్ ఒక్కతాటిపై ఉన్నప్పుడు ఎవరి తాతలు దిగొచ్చినా కాంగ్రెస్ ని ఓడించలే రాని తెలిపారు

# ఆటోలో గంజాయి అమ్ముతుండగా పట్టుకున్న ఎస్టిఎఫ్ డి టీం ఎక్సైజ్ పోలీసులు.

**హైదరాబాద్ నవంబర్ 14 తెలుగు వెలుగు**



బాలానగర్ మిథాని రోడ్డులో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ డి టీం సిఐ నాగరాజు సిబ్బంది కలిసి శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఒక ఆటోలో దుంప శ్రీనివాస్, కావేటి విజయ్ కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు ఆటోలో గంజాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 331 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆటోను గంజాయిని రెండు సెల్ఫోన్లను ఇద్దరు నిందుతులను సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 15 2025

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ జయచంద్ర మోహన్



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చెంద్రమోహన్ దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో అన్ని రికార్డ్స్ పరిసీలించడం జరిగింది.అందరు సమయపాలన పాటించి ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రజలకు కాన్పుల సంఖ్య పెంచాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యక్రమ సమన్వయకర్త బిక్షపతి,డాక్టర్ భరత్ సింహ రెడ్డి,డాక్టర్ ఐశ్వర్య,వెంకటేష్ సూపర్ వైజర్,నర్మదా స్టఫ్ నర్స్, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శు భాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతా రాములు

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ జనరల్





సెక్రటరీ నాగా సీతా రాములు శాలువాతో సత్కరించి సన్మానించారు. యూసుఫ్ గూడలోని నవీన్ యాదవ్ ఇంటి వద్ద ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న సీతారాములు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమానికి, అభివృద్ధికి పట్టం కట్టి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీకి తోడ్పడిందని చెప్పారు.

## స్వయం సహాయక సంఘం సభ్యులకు సెంట్రింగ్ పనిలో ఆరు రోజుల నైపుణ్య శిక్షణ

స్వయం సహాయక సంఘంలోని కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సెర్ప్





(ఎస్ ఇ ఆర్ పి)సంస్థ సహకారంతోటి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఎసి) ఖమ్మం జిల్లా వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని వైటిసి భవనంలో ఈనెల 10వ తారీకు నుంచి 15వ తారీకు వరకు రెండవ బ్యాచ్ ను 40 మంది తో సెంట్రింగ్ పనిలో ఆరు రోజులపాటు శిక్షణను నిర్వర్తించింది,ఈ సందర్భంగా శిక్షణ ఉపాధ్యాయుల సిబ్బంది మాట్లాడుతూఈ శిక్షణకు హాజరైన వారికి సేఫ్టీ హెల్మెట్స్, టీ షర్ట్స్, నోట్ బుక్,,పెన్ను,బ్యాగ్, భోజనం, ఉండటానికి వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు,అలాగే ఆరు రోజుల సెంట్రింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న కార్మికులకు సెర్ప్ సంస్థ ద్వారా వారికి ఒక యూనిట్ నుంచి ఐదు యూనిట్ల సెంట్రింగ్ మెటీరియల్ కొనుగోలు చేయడానికి 4 లక్షల నుంచి 20 లక్షల వరకు వారి వారి ఆసక్తిని బట్టి రుణాలను మంజూరు చేయడం జరుగుతుందనీ తెలిపారు,శిక్షణ పూర్తి చేసిన వారికి నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ( ఎన్ఎసి )వారు సర్టిఫికెట్ ని కూడా ఇవ్వటం జరుగుతుందనీ తెలిపారు,ఈ ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డి ఆర్ డి ఓ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట్ రాజు, శిక్షణ ఫ్యాకల్టీ కోండ్రు వెంకట్రావు, కోండ్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ద్వారా ఉన్నత శిఖరాలకు: జాయింట్ కలెక్టర్

- 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం
- పుస్తకాలు, గ్రంథాలయాల ఆవశ్యకత తెలుసుకోవాలి
- వారం రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు, సభలు

విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలకు చేరువైతే ఉన్నత విద్యతో పాటు పోటీ పరీక్షలలో నెగ్గి ఉన్నత శిఖరాలను అధిరోహిం చవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం నెల్లూరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిలతో కలిసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా పుస్తకాలు, గ్రంథాలయాల ఆవశ్యకతను నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా మాట్లాడుతూ, వారం రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, సాహితీ చర్చలు, వివిధ అంశాలపై ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం నిర్మాణం పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందించవలసినదిగా అధికారులను కోరారు. బాలికల శాస్త్రీయ నృత్యంతో ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాల మొదటి రోజు ఆహుతుల సన్మానంతో ముగిసింది.
ఈ కార్యక్రమంలో క్రెడాయ్ చైర్మన్ డి. రామకృష్ణ, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్





లక్షట్ పేట శ్రీ చైతన్య స్కూల్లో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అశ్విని మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని పిల్లలకి క్విజ్ పోటీలు డాన్స్ కాంపిటీషన్లో స్పీచ్ లు సాంగ్స్ కాంపిటీషన్స్ గేమ్స్ నిర్వహించారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న చిల్డ్రన్స్ డే జరుపుకుంటారు. ఇది భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు. ఆయన పిల్లల పట్ల చూపిన ప్రేమ, శ్రద్ధ కారణంగా ఈ రోజును జరుపుకుంటారు. పిల్లల హక్కులు, విద్య మరియు సంక్షేమంపై అవగాహన పెంచడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రతి సంవత్సరం నవంబర్ 14. భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని. నెహ్రూకు పిల్లలంటే చాలా ప్రేమ, ఈ రోజున ఆయనకు నివాళులు అర్పిస్తారు. పిల్లల హక్కులు, విద్య మరియు సంక్షేమం గురించి అవగాహన పెంచడం. పిల్లల భవిష్యత్తుకు అవసరమైన సంరక్షణ, ప్రేమ మరియు అవకాశాలను అందించడం. బాల కార్మికుల సమస్యలు మరియు పిల్లల రక్షణ వంటి ముఖ్యమైన సమస్యలను హైలైట్ చేయడం

## బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిమళపురంలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు.పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారత ప్రథమ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. "నేటి పిల్లలే రేపటి పౌరులు" అని,ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా ముందుండాలని సూచించారు. చదువు ద్వారా ఏదైనా సాధించడం సాధ్యమని, చదువు చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలలో యంగ్ ఒరేటర్స్ క్లబ్ (యోక్) మిడ్-ఇయర్ షోకేస్‌ను కూడా నిర్వహించారు.విద్యార్థులు పిక్చర్ టాక్,షో %ండ% టెల్,రోల్ ప్లే వంటి యోక్ కార్యకలాపాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించగా,కలెక్టర్ వారు ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఆలోకిట్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి గెలిపించిన జూబ్లీహిల్స్ ఓటర్లు - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్

**దామరగిద్ద లో గెలుపు సంబరాలు**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవాలను నిర్వహించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి,అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ఓటర్లు గెలిపించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనకు ప్రజలు ఇచ్చిన పాములను అమలుపరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాజా,లక్ష్మణ్ వెంకటరెడ్డి,తమ్మాలి రఘు, కనకి రెడ్డి,అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 8,9 న రెండు రోజులపాటు నిర్వహించే Telanaga Rising Global Summit- 2025 పై చర్చ నిర్వహించారు

## రహ్మత్ నగర్ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజారిటీ దక్కింది

నియోజకవర్గం లో కార్పొరేటర్ సీన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజారిటీ దక్కింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ %జచీ% రెడ్డి గారు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు పాదాభివందనాలు. జూబ్లీహిల్స్ శాసనసభ్యులుగా 24, 711 భారీ మెజార్టీ తో గెలుపొందిన నవీన్ యాదవ్ గారికి శు భాకాంక్షలు. రహ్మత్ నగర్ డివిజన్ లో అన్ని డివిజన్ల కంటే హైయేస్ట్ 6025 మెజార్టీ ఇచ్చిన రహ్మత్ నగర్ డివిజన్ ప్రజలకు మరొకసారి పాదాభివందనాలు తెలియచేసుకుంటున్నాను. మెజార్టీకి కారకులైన మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి వర్గం వివేక్ అన్న గారికి, అదేవిధంగా ఛైర్మెన్లు, మరియు సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరికి పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..

## సిఎం రేవంత్ రెడ్డి కార్యదీక్షకు జూబ్లీహిల్స్ ఫలితం నిలువుటద్దం

**సమిష్టికృషితో సత్ఫలితాలు సాధించాం**
**విజేత నవీన్ యాదవ్‌కు అభినందనలు**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంతో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉంచారన్న విషయం స్పష్టమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
అబద్దాలు, అవాస్తవాలు, విషప్రచారాలు చేసిన పార్టీలకు జూబ్లీహిల్స్ ఓటర్లు కర్రుకాల్చి వాతపెట్టారని అన్నారు. ఇప్పటికైనా ప్రజాతీర్పును పరిగణనలోకి తీసుకొని తమ నోటికి తాళం వేసుకోవాలని హితవు పలికారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసి విజేత నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి కార్యదక్షతకు ఈ ఫలితం ఒక రెఫరెండమ్‌గా నిలిచిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జూబ్లీహిల్స్ ప్రజల సేవలో నిమగ్నం కావాలని ఇందుకు ప్రభుత్వం తరపున అన్నివేళలా సహకారం ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వీలైనంత త్వరగా నెరవేరుస్తామని అన్నారు ముఖ్యంగా తాను ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన రెహ్మత్ నగర్ డివిజన్‌లో అత్యధిక మెజార్టీ కాంగ్రెస్ కి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అసెంబ్లీ , పార్లమెంట్, కంటోన్మెంట్, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఫలితాలే పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

## నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త : ఎస్‌బిఐ కార్డ్

న్యూఢిల్లీ : అన్ని రకాల ఆర్థిక లావాదేవీలలో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌బిఐ కార్డ్ సూచించింది. అదే విదంగా ధైర్యంగా, భద్రంగా షాపింగ్ చేయడానికి కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించింది. అంతర్జాతీయ మోసాల అవగాహనా వారోత్సవం సందర్భంగా ఎస్‌బిఐ కార్డ్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఎప్పుడూ అధికారిక బ్రాండ్ వెబ్‌సైట్లు లేదా విశ్వసనీయమైన మార్కెట్‌ప్లేస్‌లలో మాత్రమే కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించింది.. సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్‌ల ద్వారా వచ్చే నకిలీ వెబ్‌సైట్ల ర్యాండమ్ లింకులు లేదా అటాచ్మెంట్‌లపై క్లిక్ చేయవద్దని హెచ్చరించింది. లేదంటే అవి డిజిటల్ మోసాలకు ప్రధాన ద్వారాలుగా ఉపయోగించబడతాయని పేర్కొంది. సెప్టెంబర్ 2025లో ఇ-కామర్స్ మొత్తం విక్రయాల్లో 66.4 శాతం వాటా క్రెడిట్ కార్డులదేనని గుర్తు చేసింది. డిజిటల్ చెల్లింపు పద్ధతుల వినియోగం పెరుగుతున్న తరుణంలో, వినియోగదారులు ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండటం, అందుబాటులో ఉన్న ఆఫర్లు, డీల్స్‌ను తెలివిగా వినియోగించుకోవాలని సూచించింది.

# ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని తరలించే ప్రతిపాదన విరమించుకోవాలి

**స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**





భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సర్వే సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక,ఆర్థిక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని ప్రధానంగా దళిత వాడలో దళిత పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి,ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రీ - స్కూల్ విద్య అందించడానికి అందరికీ అందుబాటులో వారి మధ్యన ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని వివిధ కారణాలు,కుంటి సాకులు చెప్పి మార్చాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే దళితులు విద్యపరంగా,వైద్యపరంగా,ఉపాధిపరంగా,హార్దికప రంగా వెనుకబాటు గురవుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దళితుల స్థితిగతులలో మార్పు రాలేదని పాలకులు మారిన దళితుల జీవితాల్లో మాత్రం రాలేదని నేటికీ అనేక రంగాలలో వెనకబాటుకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.అనాజిపురం గ్రామంలో దళితవాడలో ఉన్న అంగన్వాడి కేంద్రం దళిత ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని,అలాంటి కేంద్రాన్ని మార్చొద్దని సూచించారు.అంగన్వాడి కేంద్రము 2010 సంవత్సరంలోనే నిర్మాణం చేసినారని అక్కడక్కడ బిల్డింగ్ సంబంధించిన స్లాబు పెచ్చులు ఊడుతున్నాయని వాటికి తక్షణము నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపడితే ఎలాంటి ఇబ్బంది ఉండదని అందుకు జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.మరమ్మతులు చేపట్టకుండా అంగన్వాడి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని చూస్తే కాలనీ ప్రజలతో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని నర్సింహ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,కొండపురం యాదగిరి,బొల్లెపల్లి లీల,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,సభ్యులు,గ్రామ ప్రజలు బొల్లెపల్లి స్వామి,బొల్లెపల్లి క్రాంతి,బరిగల నవీన్,బొల్లెపల్లి అంజయ్య,వెంకటస్వామి,బొల్లెపల్లి పద్మ,శారద,బుచ్చమ్మ మొగిలిపాక స్వరూప,చేగూరి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో నెహ్రూ జయంతి సంబరాలు





జగిత్యాల జిల్లా కేంద్రంలోని తారక రామానగర్ అంగన్వాడి కేంద్రంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులతో నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలు పలు వేషధారణతో నెహ్రు జయంతి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఇందులో చిన్నారిలు,విద్యార్థి విద్యార్థులు నెహ్రు ఉపాధ్యాయురాలుగా సంబరాలు నిర్వహించి అనంతరం నెహ్రు గూర్చి పిల్లలకు పలు విషయాలు వివరించడం జరిగింది.

నేటి పిల్లలే రేపటి భారతదేశాన్ని నిర్మిస్తారు.మనం వారిని ఎలా పెంచుతామనే దానిపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.అని ఆయన నమ్మేవారు.దేశ భవిష్యత్తు కోసం పిల్లలకు నాణ్యమైన విద్య మరియు మంచి వాతావరణం కల్పించాలని ఆయన ఎప్పుడూ నొక్కి చెప్పారని, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అర్థమయ్యే విధముగా వివరించిన అంగన్వాడి టీచర్ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచరు,ఆయాతల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# దళిత హక్కుల సాధనకు 'చలో ఢిల్లీ' కరపత్రం ఆవిష్కరణ

**దళితుల సాధికారతకై చలో ఢిల్లీ పిలుపు**

**రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగాలి ఎమ్మార్పీఎస్**

**సామాజిక న్యాయ సాధనకు కరపత్రం విడుదల**

**ప్రతి గ్రామంలో అవగాహన పెంచాలి: ఎమ్మార్పీఎస్ నేతలు**

**దళితులపై దాడులను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలి**

**రాజ్యాంగ విలువల రక్షణే సమానత్వ సమాజానికి మార్గం**

**సీజేఐ గవాయి ఘటనపై ఢిల్లీలో భారీ నిరసనకు పిలుపు**

**యువత ముందుకు వస్తేనే అభివృద్ధి సాధ్యం**



**ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ**

**కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ**

ఎల్కతుర్తి మండల అంబేద్కర్ కూడలిలో దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఎమ్మార్పీఎస్ నాయకులు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు, హక్కుల హననాన్ని నిర్మూలించడానికి ప్రతి గ్రామంలోనూ అవగాహన సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గమే సమానత్వ సమాజానికి దారి చూపుతుందని పేర్కొన్నారు.

సమాజంలో మన వర్గాల అభివృద్ధి కోసం చేసిన రాజ్యాంగ పరిరక్షణలను కాపాడుకోవాలి అని దళితులపై జరుగుతున్న దాడులు, హక్కుల ఉల్లంఘనలపై ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి చెయ్యాలని సమాజం విద్య ఆర్థిక రంగాలలో ముందు కెళ్లాలంటే యువత చైతన్యంతో ముందుకు రావాలి హితవు పలికారు.ప్రస్తుత పరిస్థితుల్లో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండించారు దళిత సమాజం ఐక్యంగా ఉంటే ఏ అన్యాయం జరిగినా ఎదుర్కొనే శక్తి ఉంటుందని తెలిపారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పైన జరిగిన దాడికి నిరసనను తెలుపుటకు ఈనెల 17వ తేదీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, చిలుముల రమేష్ మాదిగ, అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, గంగారపు రాజు మాదిగ, శనిగరపు వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మహబూబాబాద్ మండల పరిధిలో బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం బాలల దినోత్సవం పురస్కరించుకొని ఎంపీ యుపిఎస్ బ్రాహ్మణపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో డీఈఓ గా బండారు ప్రణవి,ఎం ఈ ఓ గా వాసం వైష్ణవి,హెడ్ మాస్టర్ గా షేక్ రియా మెహక్, వీరితోపాటు 24మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారవత్ భద్రు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని శ్రద్ధగా పాఠాలు నేర్చుకొని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రగతికి, పాఠశాల అభివృద్ధికి తీసుకుంటున్న కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక ,మాడిశెట్టి సూర్య ప్రకాష్,గొట్టిముక్కల పవన్ రాజ్, రాచకొండ ఉపేందర్,కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాదె రుక్మా రెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్ డే వేడుకలు




మహబూబాబాద్ పట్టణ పరిధిలో గాదెరుక్మా రెడ్డి మెమోరియల్ హై స్కూల్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పాలన దినోత్సవన్నీ నిర్వహించరు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన ఉండాలని అన్నారు స్వయం పాలన దినోత్సవం లో పాల్గొన్న ఉపాధ్యాయుల అనుభవాలు వారికెంతో ఉపయోగపడతాయని క్రమశిక్షణతో కూడిన విద్య సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్ రఘు స్వామి వీరన్న ఉపేందర్ కపిలయ్య సరోజిని రాధిక సరస్వతి ఓసిమా శిరీష జోష్ణ అర్పిత రేణుక ఉమామ ప్రభావతి పూజిత వెన్నెల సుధారాణి పుష్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ దృష్టిలో మేము ఉన్నామా లేమా తుర్కా శకుల సంక్షేమ సంఘం జగిత్యాల



మాజీ క్రికెటర్ మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఫకీర్ దూదేకుల వర్గాల డిమాండ్లపై సంతకం చేశారు అది మంచి విషయం ఆ వర్గాలకు న్యాయం కావాలి కానీ మన తురక కాశకుల సంక్షేమం గురించి ఏమిటి అంటే మరీ బండలు కొట్టి చెమటోడ్చి జీవించే పత్తర్ పోడు తుర్కకాశ సమాజం ఎప్పుడు గుర్తింపు పొందుతుంది మన కష్టాలు మన ప్రాణాలు మన పోరాటం ఎప్పుడు ప్రభుత్వ దృష్టికి చేరుతాయి ప్రతి ప్రభుత్వం వచ్చిన వాగ్దానాలు చేస్తోంది కానీ మనం మాత్రం ఇంకా నీడలోనే ఉన్నాం ఇప్పుడు ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది అసలు మేము ప్రభుత్వాల ప్రభుత్వాల దృష్టిలో ఉన్నామా లేక పక్కన పెట్టబడిన వాళ్ళమా అని జగిత్యాల జిల్లా తుర్కకాషకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# కోటగడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ లో బాలల దినోత్సవం సందర్భంగా ఎంపీపీ ఎస్ కోటగడ్డ పాఠశాలలో బాలల దినోత్సవం తో పాటు పీటీమ్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులతో మమేకమై వారి అభివృద్ధి పై రోజు విద్యార్థులతో చర్చించాలని, వారితో ఇంటరాక్ట్ కావాలని విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలు కూడా అవగాహన ఉండాలని కోరడం జరిగినది. ఈ సమావేశంలోనే విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గురునాథం మరియు ఉపాధ్యాయులు బిచ్చా నాయక్, రాము. ఏ ఏ పిసి చైర్మన్ మరియు సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా పాఠశాలలో బాలల దినోత్సవం...

**పదివేల విలువగల 400 విజ్ఞాన పుస్తకాలను అందజేత..**

**పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం..**

బిజినపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈషా ఆస్పత్రి చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ యోజిత బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలకు పదివేల రూపాయల విలువ గల 400 విజ్ఞానం, కథలు, అద్భుత హాస్య, బొమ్మల పుస్తకాలను చిన్నారులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో క్లాస్మేట్ క్లబ్ ద్వారా నిర్వహించిన వివిధ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం క్లబ్ జిల్లా కోశాధికారి గాడి సురేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ గౌడ్,నివేదిత, కృష్ణయ్య ఆనంద్ , ప్రభాకర్,రమ్య, ఉపాధ్యులు నాగేశ్వరీ, స్వాతి, అలేఖ్య, అరుణ,పద్మ,క్లబ్ కోశాధికారి సూర్య కళ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి పట్టణం,ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను ఈరోజు ఎస్పీ ప్రారంభించారు.




### ఈ సందర్భంగా గా ఎస్పీ మాట్లాడుతూ....

ప్రజల రక్షణకు,నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు.సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడం లో ఆలస్యం జరిగేది,కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోంది" అని అన్నారు.

ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి,ఈరోజు కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు,చోరీలు, గొడవలు,రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు."కెమెరాలు పోలీసుల 'మూడో నేత్రం'. ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం




అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు.కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. "ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం.ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి,రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

# పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయండి.

### పిడి ఎస్ యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య భవన్లో పిడిఎస్యు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం గోడ పత్రికలను టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా విద్యార్థి లోకంలో తలలో నాలుకల విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సంఘం పిడిఎస్యు అని కొనియాడారు. పిడిఎస్యు విద్యార్థి సంఘం




తెలుగు రాష్ట్రాలలో ఎంతోమంది నాయకులను అందించిందని మరింత మందిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దని తెలిపారు. ఉద్యమాల పుట్టిల్లు విప్లవాలకు ఓరుగల్లు గా పేరుగాంచిన వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభలు రాబోయే విద్యార్థి వ్యతిరేక విధానాలను మరింత ప్రజల్లోకి విద్యార్థి లోకంలోకి ప్రచారం చేయడానికి వేదిక కానున్నాయి. శాస్త్ర విద్యా సాధన కోసం సమసమాజ స్థాపన కోసం ఎంతోమంది నేలకొరిగిన ఆ భావజాలం కోసం ఆ లక్ష్యం కోసం ఇంకా ప్రగతిశీల విద్యార్థులు పోరాడుతూనే ఉన్నారని ఇటువంటి ఎంతో చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం మహాసభలకు మేధావులు విద్యార్థులు విద్యాభిమానులు అందరూ ఈ మహాసభల విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్ష కార్యదర్శులు సునావత్ సుస్మంత్ షేక్ షబ్బీర్ టౌన్ ఉపాధ్యక్షుడు బైరి దిలీప్ సహాయ కార్యదర్శి సంజయ్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

విప్లవ అభివందనాలతో...

షేక్ షబ్బీర్

# నిర్లక్ష్యం చేస్తే కిడ్నీ, గుండె, నేత్రాలు, లివర్ పై ప్రభావం లిజీవనశైలి మార్పుతోనే అడ్డుకట్ట

మహబూబాబాద్, జిల్లా లో

### నేడు ప్రపంచ డయాబెటిస్ డే




మధుమేహం.. (డయబెటిస్ లేదా షుగర్) వ్యాధి వేగంగా విస్తరిస్తోందని, దీని విషయంలో నియంత్రణ కోల్పోతే కళ్లు దెబ్బతింటాయని. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు రావొచ్చు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ పేర్కొన్నారు.

శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యాలయ ఆవరణలో ప్రపంచ డయబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులలో లివర్, క్లోమగ్రంధి పనితీరు మందగించడం జరుగుతుందని, షుగర్ అధికమైనప్పుడు మానని పుండ్లు ఏర్పడి రక్తప్రసరణ తగ్గి కాలివేళ్లు, కాలును మోకాలి వరకు తీసేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అంతేకాక బీపీ కూడా వస్తుందని ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 1991 నుంచి నవబంర్ 14వ తేదీని వరల్డ్ డయాబెటిస్ డేగా ప్రకటించిందని ఆయన తెలిపారు.

జిల్లాలో వైద్యశాఖ ఆధ్వర్యంలో షుగర్ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని. జిల్లాలో ఇప్పటి వరకు 20,773 మందికి చికిత్స అందిస్తున్నామని పేర్కొంటూ, ఈ సం వత్సరం థీమ్ గా జీవిత దశలలో మధుమేహం అనే పేరుతో ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే..

షుగర్ వ్యాధిగ్రస్తులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని. లేకుంటే రక్తనాళాల్లో ఆటంకాలు ఏర్పడొచ్చు, దాని ఫలితంగా గుండెపోటు రావోత్సాని. పక్షవాతం బారిన పడొచ్చుఅని తెలిపారు. వ్యాధి ఉన్న ప్రతి నలుగురిలో ఐదేళ్ల తర్వాత కంటి రెటీనా దెబ్బతినే అవకాశం ఉందని దీనినే డయాబెటిస్ రెటినోపతి అంటారని ఇందు వల్ల చూపు కోల్పోయే ప్రమాదం ఉందని పేరుకొన్నారు.

అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ వ్యాధి రావడానికి ప్రధాన కారణం మారిన ఆహార అలవాట్లు, జంక్ ఫుడ్స్ తీసుకోవడం, శారీరకశ్రమ లేకపోవడం, కంప్యూటర్, టీవీలకు అతుక్కుపోతుండటం వల్ల ఊబకాయం వచ్చి తద్వారా షుగర్ కూడా వస్తోందని, అలాగే ఒత్తిడి కూడా మరో కారణం అని వంశపారంపర్యంగా రావొచ్చు అని తెలిపారు.

క్లోమగ్రంధిలో ఇన్సులిన్ ఉత్పత్తి జరగ డంలో హెచ్చు తగ్గుల వల్ల తిన్న ఆహార పదార్థాలు చక్కెరగా మారి రక్తంలో కలిసే ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడి షుగర్ బారిన పడుతున్నారన్నారు.

### ప్రధాన లక్షణాలు

ఎక్కువగా దాహం. ఆకలి వేయడం, నీరసం, తరచూ మూత్రానికి వెళ్లడం, బరువు తగ్గడం, కొన్ని సందర్భాల్లో కంటి చూపు మందగించడం, గాయాలు త్వరగా మానకపోవడం, ఎక్కువ సేపు నిద్రపోవడం లాంటివి ప్రధాన లక్షణాలుగా వుంటాయని జబ్బు వచ్చిన తర్వాత బాధపడే కంటే రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మేలని, అందుకు ఆహారంలో మార్పులు చేసుకోవాలని శీతల పానీ యాలు, షుగర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థా లకు దూరంగా ఉండాలని. ఒత్తిడి తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం, వ్యాయామం చేయాలని. సకాలంలో నిద్రపోవాలని. పచ్చని ఆకు కూరలు, కాయకూరలు, పప్పులు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని రీఫండ్ ఆయిల్స్ కు బదులు ఆరోగ్యకరమైన నూనెలు వాడాలని. సొంతంగా గానుగ పట్టించిన నూనెలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయన తెలిపారు.

ఈ సమావేశములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ ప్రత్యూష, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సిహెచ్ఓ సక్కుబాయి, ఆరోగ్య విద్యా బోధకులు, గీత, శారద, రామకృష్ణ, లోక్య, ఎన్‌హెచ్ఎం డిపిఓ నీలోహన, అశోక్, ప్రశాంత్, రమేశ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు నిర్వహించిన జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు నిర్వహించిన జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.మాజీ ప్రధాని జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్ ,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,దాసరి లావణ్య ప్రవీణ్, దుమల రాజకుమార్ ,ఫిరోజ్, బిక్షపతి, శరత్ రావు,విగ్నేష్, జమీల్ ,గౌరిశెట్టి హరీష్ ,సలావుద్దీన్ మున్నా, ఫరూక్,జిలానీ,అహమ్మద్,మహేష్, నదీమ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు




ఏపీఓ,ప్రధానోపాధ్యాయులు,గ్రామా సెక్రటరీ,పాఠశాల సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయ

### 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు







58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు ఈ రోజు ప్రారంభమైనవి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి గారు జాతీయ పతాకావిష్కరణ చేసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి. తెలంగాణ తల్లి చిత్రపటానికి. పూలమాల వేసి వారోత్సవాలు ప్రారంభించారు అనంతరం జరిగిన వారోత్సవాల ప్రారంభ సమావేశానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ .శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించినారు . ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ . A . భాస్కర రావు గారు హాజరైనారు. సమావేశ ప్రారంభానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి. గ్రంధాలయ పితామహులు SR .రంగనాథన్ చిత్రపటానికి. పూలమాలంకరణ చేసినారు ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు గ్రూప్స్ కి సంబంధించిన పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు . అదేవిధంగా గ్రంధాలయానికి రావాల్సిన సెస్ బకాయిలు చెల్లించుటకు జిల్లాలోని మున్సిపాలిటీలకు గ్రామపంచాయతీలకు తగిన ఆదేశములు ఇస్తానని తెలిపినారు. అదేవిధంగా రూ.100/ చెల్లించి గ్రంథాలయంలో సభ్యులుగా చేరినారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి M సుధీర్ గారు . అతిథులుగా శ్రీ పోలిశెట్టి అనిల్ కుమార్. శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు . శ్రీ మాటూరి బాలేశ్వర రావు . శ్రీ జంపాల అంజయ్య . కరిపే నరసింహారావు . సి అక్కినేనిపల్లి నరసింహారావు . శ్రీ పి శంకర్ రెడ్డి శ్రీ బట్టు రామచంద్రయ్య . సల్లావుద్దీన్ . కైరం కొండ వెంకటేష్ . వడిచెర్ల కృష్ణ యాదవ్. ఎండి మజార్ చల్ల గురుగుల రఘుబాబు గుర్రాల శ్రీనివాసరావు మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజు కొల్లూరు రాజు. నాగారం శంకర్ గారు. బర్రె నరేష్ ఎండి . ఉజయర్ .సాయిపాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రంధాలయ ఉద్యోగులు రీడర్స్ భగయత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అతిథులందరిని శాలువతో సన్మానించనైనది.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456